# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 396 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, గురువారం.26.06.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆర్ధప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జీలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## త్వరలో 'రాజీవ్ యువ వికాసం' అమలు?



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 25

రాష్ట్రంలోని యువత 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ప్రభుత్వం ఎప్పుడు అమలు చేస్తుందా అని ఎదురు చూస్తోంది. ఈ స్కీమ్ను ఈనెల 2న ప్రారంభించాల్సి ఉండగా వాయిదా పడింది. అయితే నిన్న 'రైతు నేస్తం' కార్యక్రమంలో సీఎం రేవంత్ దీనిపై స్పష్టత ఇచ్చారు. 'రైతు భరోసా' పూర్తవడంతో రాబోయే రోజుల్లో రాజీవ్ యువ వికాసం పథకంపై దృష్టి పెడతామని చెప్పారు. ప్రణాళికలు రూపొందించుకుని వచ్చి యువతకు న్యాయం చేస్తామని తెలిపారు.

## డైనమిక్ ఐఏఎస్ ఆమ్రపాలీకి భారీ గుడ్ న్యూస్.. క్యాట్ కీలక ఉత్తర్వులుతెలంగాణలో కీలక పోస్టు



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 25

ఆంధ్ర ప్రదేశ్ లో పర్యాటక శాఖలో ఎండీగా పనిచేస్తున్న ఆమ్రపాలీ కాటకు క్యాట్ లో బిగ్ రిలీఫ్ దొరికింది.మళ్లీ తెలంగాణకు కేటాయిస్తు క్యాట్ కీలక ఉత్తర్వులు వెలువరించింది. ఈ క్రమంలో కొన్ని నెలల క్రితం ఆమ్రపాలీ కాట.. తెలంగాణలో జీహెచ్ఎంసీ కమిషర్ గా పనిచేస్తున్న ఆమ్రపాలీ కాట అనూహ్యంగా డీవోపీటీ ఆదేశాల మేరకు ఏపీ క్యాడర్ కు బదిలీపై వెళ్లారు. అక్కడకు వెళ్లిన ఆమ్రపాలీ కాటకు చంద్రబాబు ప్రభుత్వం పర్యాటక శాఖలో కీలక బాధ్యతలు అప్పగించింది. ఈ క్రమంలో టూరిజం డెవలప్ మెంట్ కోసం ఆమ్రపాలీ కాట తనదైన మార్క్ చూపించారు. అయితే.. తెలంగాణలో పనిచేస్తానని ఆమ్రపాలీ కాటు గతంలో ఆమ్రపాలితో పాటు.. పలువురు ఐఏఎస్ లు, ఐపీఎస్ లు.. క్యాట్ ను ఆశ్రయించారు. ఈ క్రమంలో తాజాగా.. ఆమ్రపాలీకి మాత్రం మరల తెలంగాణ క్యాడర్ ను కేటాయిస్తు క్యాట్ సంచలన ఆదేశాలు జారీ చేసింది.దీంతో ఐఏఎస్ అధికారి ఆమ్రపాలి కాటకు క్యాట్‌లో ఊరట కలిగింది. గతంలో ఆమ్రపాలీ కాట జీహెచ్ఎంసీ కమిషర్ గా పనిచేసినప్పుడు హైదరాబాద్ మొత్తం తనదైన మార్క్ చూపించారు.అంతే కాకుండా.. వర్షాలు కురిసినప్పుడు ఆమ్రపాలీ కాట.. సామాన్యుల మాదిరిగా రోడ్ల మీదకు వెళ్లి మరీ వారి సమస్యల్ని అడిగి మరీ తెలుసుకునే వారు.ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డికి సైతం ఆమ్రపాలీ అంటే మంచి అధికారిని అని ఒక గుర్తింపు ఉంది. రేవంత్ రెడ్డి సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మర్యాద పూర్వకంగా ఆమ్రపాలీ కలిశారు. మరోవైపు ప్రస్తుతం తెలంగాణ క్యాడర్ కు బదిలీ అయిన ఆమ్రపాలీకి రేవంత్ రెడ్డి పేషిలో కీలక పోస్టు ఇవ్వనున్నట్లు వార్తలు జోరుగా వస్తున్నాయి. ఈ క్రమంలో యంగ్, డైనమిక్ అధికారిణి అయిన ఆమ్రపాలీకి ఎలాంటి పోస్ట్ ఇస్తారనేదానిపై సస్పెన్స్ కు తెరపడాలంటే మరికొన్ని రోజులు వేచి ఉండాల్సిందే.

## జంట నగరాల బోనాల నిర్వహణకు 20 కోట్ల నిధులు జారీ

తెలంగాణ బోనాలు, సాహితీ ప్రస్తావన కు ఎంతో ప్రాముఖ్యత ఉంది

రూ. 20 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 25

తెలంగాణలో అత్యంత అంగరంగ వైభవంగా హైదరాబాద్ జిల్లా జిహెచ్ఎంసి పరిధిలో గల దేవాలయాల్లో నిర్వహించే బోనాల ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 20 కోట్ల రూపాయలను 2783 దేవాలయాలకు వివిధ కార్యక్రమాలు నిర్వహణకై చెక్కుల రూపంలో నిధులు జారీ చేయడం జరిగిందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.

బోనాల ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 20 కోట్లు అందించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆషాడమాసంలో ముందుగా నగరంలో గోల్కొండ బోనాలు జూన్ 20న, జూలై 1,2 తేదీలలో బల్కంపేట ఎల్లమ్మ బోనాలు, జూలై 13,14 తేదీలలో శ్రీ ఉజ్జయిని మహాకాళి దేవస్థానం నందు, జూలై 20న లాల్ దర్వాజా బోనాలు అలాగే జూలై 23న చార్మినార్ భాగ్యలక్ష్మి బోనాలు అలాగే మిగిలిన దేవాలయాల కూడా బోనాల ఉత్సవాలు వైభవంగా జరుగుతాయని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ సంప్రదాయానికి, నిర్దిష్ట విధి విధానాల చట్రానికి అతీతంగా ఉండే మాతృదేవతారాధన, గ్రామీణ దేవతారాధన లోంచి పుట్టిన బోనాలు క్రమక్రమంగా సాంప్రదాయంగా ఏర్పడటం ఒక విశేషం అని ఈ పరిణామ క్రమంలో హైదరాబాద్ జంట నగరాల్లో శతాబ్ద కాలం నుంచి జరుగుతున్న ఈ బోనాల పండుగ మరెన్నో సామాజిక, నిర్మాణాత్మక పరిణామాలను కూడా చెప్పకనే చెబుతుందని అన్నారు. మొదట్లో పల్లెలకు, గ్రామాలకు సంబంధించిన ఉత్సవ విశేషంగా బోనాల పండుగ ఉండేదని ఇప్పుడు హైదరాబాద్ నగరంకి విస్తరించి మహానగరంగా ఎదిగిన తర్వాత కూడా అనాదికాలపు గ్రామీణ జీవన సంస్కృతికి ఇంత ఆదరణ, ఆచరణ ఉండటం భారతీయ జీవన విధానంలోని వైవిధ్యతకు, తెలంగాణ ప్రజల్లో ఉండే మట్టి మానవ సంబంధాల పరస్పర ప్రభావానికి అచ్చమైన ఉదాహరణలుగా బోనాలు చెప్పుకోవచ్చు అని మంత్రి తెలిపారు. స్త్రీలను శక్తి రూపాలుగా ఆరాధించే విధానం 12వ దశాబ్ద కాలం నాటికే తెలంగాణ ప్రాంతంలో బోనాలు సాహితీ ప్రస్తావన వ్యాప్తిలో ఉందని మంత్రి తెలిపారు

బోనాల సందర్భంగా జిహెచ్ఎంసి పరిధిలో గల జంట నగరాల దేవాలయాల్లో ఊరేగింపు దశ గతంలో స్వాగతం, శోభయాత్ర, తొట్టెల ఊరేగింపు, పోతురాజుల వీరంగాలు, ఎదుర్కోలు, అలాగే బోనాల సమర్పణలో అమ్మవారి గుడి దగ్గరికి బోనాలు సమర్పించడం, ముక్కులు తీర్చుకోవడం బోనాలు పంచటం, జరుగుతుందని అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పణ, కళ్యాణ మహోత్సవం, బోనాలు ఎత్తే కార్యక్రమం, రంగం నిర్వహణ, అంబారి ఊరేగింపు కార్యక్రమం, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా కళా ప్రదర్శనలు తదితర కార్యక్రమాలకు నిధులు జారీ చేయడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు.

## రూ.5.77 కోట్లతో ప్రతి జిల్లాలో తెలంగాణ తల్లి విగ్రహాలు ఏర్పాటు

సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా డిసెంబరు 9న ఈ విగ్రహాలను ఆవిష్కరించాలని నిర్ణయించిన రేవంత్







హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 25

ఒక్కో విగ్రహానికి రూ.17.5 లక్షలు దాకా ఖర్చు రాష్ట్రంలోని 33 జిల్లాల కలెక్టరేట్లలో తెలంగాణ తల్లి విగ్రహాలను ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం 12 అడుగుల ఎత్తులో ఈ ప్రతిమలను ఏర్పాటు చేయాలని, ఒక్కో విగ్రహ ఏర్పాటుకు దాదాపు రూ.17.5 లక్షల వరకు ఖర్చు చేయాలని ప్రాథమికంగా నిర్ణయించినట్టు సమాచారం33 జిల్లాలకు కలిపి సుమారు రూ.5.77 కోట్లు అవుతుందని అంచనా






## ఐఏఎస్ లు వారానికి రెండు పాఠశాలలు సందర్శించాలి రేవంత్

రాష్ట్రంలో విద్యావ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 25

జిల్లాల్లోని ఐ.ఏ.ఎస్ అధికారులు వారానికి 2 పాఠశాలలను సందర్శించాలని విద్యాశాఖ సమీక్షలో సూచించారు. ఈ ఏడాది పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు నిర్మించాలని చెప్పారు. మధ్యాహ్న భోజనం తయారీకి సోలార్ కిచెన్ల ఏర్పాటుపై దృష్టి సారించాలన్నారు. టెన్త్ పాసైన విద్యార్థులు కచ్చితంగా ఇంటర్లో చేరేలా చూడాలని తెలిపారు.

## బుధవారం రోజు తెలుగు రాష్ట్రాల సీఎంలతో పి ఎం మోదీ భేటీ



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 25

నేడు తెలుగు రాష్ట్రాల సీఎంలతో పీఎం మోదీ భేటీ ఏపీ, తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ సీఎంలతో ప్రధాని మోదీ బుధవారం సమావేశం కానున్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి ప్రాజెక్టులతో పాటు పలు కీలక అంశాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రాల మధ్య సహకారం పెంచి, కేంద్ర-రాష్ట్ర సమన్వయంతో ప్రాజెక్టులను వేగవంతం చేసేందుకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు సమాచారం.

## రాజ్యాంగంపై బిజెపి వంచనకు పాల్పడుతోంది

న్యూఢిల్లీ :నివాస్ న్యూస్ ప్రతినిధి రాజ్యాంగంపై బిజెపి వంచనకు పాల్పడుతోందని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. బుధవారం నాడిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై తీవ్ర విమర్శలు చేశారు. అత్యవసర పరిస్థితి 50వ వార్షికోత్సవాన్ని ఉపయోగించి తన ప్రభుత్వ వైఫల్యాల నుండి దృష్టిని మళ్లించాలని మోడీ యత్నిస్తున్నారని ఖర్గే ఆరోపించారు. అత్యవసర పరిస్థితి వార్షికోత్సవాన్ని ప్రసంగాలు, లేఖలు, బహిరంగ కార్యక్రమాలతో జరుపుకోవాలని, దానిని 'రాజ్యాంగ హత్య'గా చిత్రీకరించాలని మోడీ ప్రభుత్వం రాష్ట్రాలను ఆదేశిస్తూ ఒక సర్క్యులర్ జారీ చేసిందని ఖర్గే, ఇది నాటకీయ చర్య అని విమర్శించారు. "రాజ్యాంగ నిర్మాణంలో ఎటువంటి సహకారం లేని, స్వాతంత్ర్య పోరాటంలో ఎటువంటి పాత్ర లేని, ఒకప్పుడు రామ్ లీలా మైదానంలో బి.ఆర్. అంబేద్కర్, జవహర్‌లాల్ నెహ్రూ, మహాత్మా గాంధీ చిత్రాలను తగలబెట్టిన వారు ఇప్పుడు తాము రాజ్యాంగ రక్షకులమని చెప్పుకుంటున్నారు"

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే : చిట్టెం రామ్మోహన్ రెడ్డి.



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.నారాయణపేటకు చెందిన సీనియర్ రిపోర్టర్ కే. భీంషేన్ రావు సతీమణి కే. నాగమణి 49 గుండెపోటుతో మృతి చెందగా బుధవారం మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టేం రామ్మోహన్ రెడ్డి నారాయణపేట అశోక్ నగర్ ఇంటికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. భీంషేన్ రావు తో పాటు ఇద్దరు కుమారులు రఘుప్రేమ్, వేంకటేష్ ప్రసాద్ లను ఒదార్శి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఆ భగవంతుడు బాధిత కుటుంబానికి మనోధైర్యం ఇవ్వాలని ఆకాక్షించారు మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ మార్కెట్ చెర్మన్ నరసింహ గౌడ్, సుదర్శన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, లైన్స్ క్లబ్ సభ్యులు గందె రవికాంత్, శర్నపల్లి రవికుమార్, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే జిఎంఆర్ ను కలిసిన గుమ్మడిదల మున్సిపల్ కమిషనర్



**పటాన్ చేరు: జూన్ 25 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

ఇటీవల జరిగిన బదిలీలలో గుమ్మడిదల మున్సిపల్ కమిషనర్ గా బదిలీపై వచ్చిన దశరథ్ బుధవారం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఏర్పడిన గుమ్మడిదల మున్సిపల్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని సూచించారు.

## మాగనూర్ .నూతన ఎంపీడీవోకు సన్మానం



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.మాగనూర్ మండలానికి. నూతనంగా ఎంపీడీవో బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ని బీజేపీ నాయకులు శాలువాతో సన్మానించారు. ఎంపీడీవో శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడారు. గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని, గ్రామ ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. మండల అధ్యక్షుడు రాంగోపాల్, ప్రధాన కార్య దర్శి అశోక్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, భీంరాజు, సుమన్ నాయకులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు నిర్వహించాలి హెచ్ సి




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 25**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు నిర్వహించాలంటూ ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఆదేశాలు జారీ చేసింది. 30 రోజుల్లో వార్డుల విభజన చేయాలని పేర్కొంది. కాగా ఎన్నికల నిర్వహణకు 30 రోజుల సమయం కావాలని ప్రభుత్వం, 60 రోజుల గడువు కావాలని హెచ్ సిని ఎస్ ఈ సి కోరిన విషయం తెలిసిందే. దీంతో సర్పంచి ఎలక్షన్స్ సెప్టెంబర్లోపు జరగనున్నాయి.

## 3 నెలలుగా జీతాలు లేక అవస్థలు




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా:జిల్లా పరిధిలో పశు సంచారా వైద్య సేవలు అందిస్తున్న 1962 మంది సిబ్బంది గత మూడు నెలలుగా జీతాలు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదర్కొంటున్నారనిజిల్లా పశు సంచార వైద్య వాహన సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1962 మంది ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని గోడు వెళ్లబోసుకున్నారు. ప్రభుత్వం గత రెండు నెలలుగా జీతాలు ఇవ్వకున్న మా విధిని మేము మారువలేమని, ముగా జీవాలకు తాము వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. మూడు నెలలుగా జీతాలు లేక కుటుంబ పోషణ భారంగా మారిందని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మమ్మల్ని గుర్తించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1962 మంది పశు సంచార వైద్య సేవల సిబ్బందికి జీతాలు మంజూరీ చేయాలనీ వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## రైతుబంధు డబ్బులు ఇవ్వలేదని తండ్రి నాలుక కోసేసిన కొడుకు



**మెదక్ జిల్లా నివాస్ న్యూస్ జూన్ 25**

మెదక్ జిల్లా హవేలీఘనపూర్ మండలం ఔరంగాబాద్ తండాకు చెందిన బానోత్ కీర్యా అనే రైతుకు ఎకరం భూమి ఉండగా, రూ.6000 రైతుబంధు పథకం కింద జమ చేసిన ప్రభుత్వం రైతుబంధు డబ్బు ఇవ్వమని తన చిన్న కొడుకు సంతోష్ అడగడంతో, ఆరోగ్యం బాగాలేక రూ.2000 ఖర్చు చేశానని మిగతా రూ.4000 ఇస్తానని చెప్పిన తండ్రి కీర్యా దీంతో తీవ్ర ఆగ్రహానికి గురయ్యి, తండ్రిని కొట్టడమే కాకుండా గొడ్డలితో నాలుక కోసేసిన సంతోష్ తీవ్ర రక్తస్రావం కావడంతో కీర్యాను మెదక్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించి, అతని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.

## భారీగా తగ్గనున్న బియ్యం ధరలు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 25**

ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య నెలకొన్న సైనిక ఉద్రిక్తతలు నేరుగా భారత బియ్యం ఎగుమతులపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయి. ఆల్ ఇండియా రైస్ ఎక్స్పోర్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సతీష్ గోయల్ తెలిపిన వివరాల ప్రకారం.. ప్రస్తుతం దాదాపు లక్ష టన్నుల బాస్మతీ బియ్యం మన దేశంలోని కాండ్లా, ముంద్రా వంటి ప్రధాన నౌకాశ్రయాల్లో నిలిచిపోయింది. ఈ బియ్యం ఇరాన్కు ఎగుమతి కావాల్సినది. ఇరాన్ భారత బాస్మతీ బియ్యం దిగుమతుల్లో రెండో అతిపెద్ద దేశం. దేశం నుంచి ఎగుమతయ్యే మొత్తం బాస్మతీ బియ్యంలో దాదాపు 18-20 శాతం ఇరాన్కు వెళుంది. ఇప్పుడు ఆ సరకు సముద్ర మార్గంలో ముందుకు సాగలేకపోవడం వల్ల, భారీగా నిలిచిపోయిన నిల్వలు నౌకాశ్రయాల్లో మిగిలిపోయాయి. సాధారణంగా విదేశాలకు పంపే సరకులపై బీమా తీసుకోవడం పరిపాటి. కానీ యుద్ధం, ఉగ్రవాదం వంటి పరిస్థితుల్లో జరిగిన నష్టానికి సాధారణ బీమా కవరేజ్ వర్తించదు. ఈ నేపథ్యంలో, ఎగుమతిదారులు తమ సరుకును రవాణా చేయడానికి వెనుకంజ వేస్తున్నారు. గుజరాత్లోని ముంద్రా, కాండ్లా పోర్టుల్లో ఇప్పటికే లక్ష టన్నుల బాస్మతీ నిలిపివేయబడటానికి కారణం ఇదే. బియ్యం దిగుమతికి చెల్లింపులు ఆలస్యం కావడం, రవాణా ఖర్చులు పెరగడం వంటి అంశాలు కూడా ఈ సంక్షోభాన్ని మరింత పెంచుతున్నాయి. ఇరాన్కి వెళ్లాల్సిన బియ్యం నిలిచిపోయిన నేపథ్యంలో దేశీయంగా బాస్మతీ బియ్యం ధరలు తగ్గుతున్నాయని గోయల్ తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లో బాస్మతీ ధర కిలోకు రూ.4 నుండి రూ.5 వరకూ పడిపోయినట్లు తెలుస్తోంది. దీని వలన రైతులు, మిల్లర్లు, ట్రేడర్లు తీవ్రంగా నష్టపోతున్నారు. అయితే, ఈ సమస్య పరిష్కారానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని గోయల్ తెలిపారు.

## చెంచు గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు

యర్రగొండపాలెం : మండల పరిధిలోని నల్లమల అటవీ ప్రాంతంలో నివసిస్తున్న చెంచు గిరిజనులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి (డిఎంఅండ్హెచ్వో) డాక్టర్ తోకల వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. అంకమ్మగూడెం, గాంధీనగర్, వెంకటాద్రిపాలెం, గంజివారిపల్లి గ్రామాల్లోని చెంచు గూడేలను మంగళశారం సందర్శించారు. అనంతరం చెంచు గిరిజన ప్రజలతో ముఖాముఖిగా సంభాషించారు.

# పటాన్‌చెరు నియోజకవర్గం జిన్నారంలో రైతుల సంబరాలు

**-ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గ రైతులకు రైతు భరోసా అందించాం**

**-తెలంగాణ ప్రభుత్వానికి రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపిన "కాట"**

**-భారీ ర్యాలీ, సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాట శ్రీనివాస్ గౌడ్**

**జిన్నారం: జూన్ 25 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

పటాన్‌చెరు నియోజకవర్గంలోని అర్హులైన రైతులకు రైతు భరోసా నిధులు విజయవంతంగా జమ కావడాన్ని పురస్కరించుకుని, జిన్నారం గ్రామంలో రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేసిన పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ . ఈ సందర్భంగా మాట్లాడుతూ "రైతుల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యమణి, ఇచ్చిన మాట ప్రకారం పటాన్‌చెరు నియోజకవర్గంలోని ప్రతి అర్హులైన రైతుకు రైతు భరోసా నిధులు అందించామని, కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే నిలబెట్టుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కి రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కె ఎస్ జి యువసేన సభ్యులు పాల్గొన్నారు.







## మత్తు పదార్థాలతో మానవాళికి ముప్పు -పటాన్ చెరు డీఎస్పీ ప్రభాకర్

**బొల్లారం: జూన్ 25 ( నివాస్ న్యూస్ ప్రతినిధి)**

మత్తు పదార్థాల వినియోగం వల్ల మానవాళికి పెను ముప్పు పొంచి ఉందని, ఈ ఘోర ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి ప్రతీ ఒక్కరు డ్రగ్స్ వ్యతిరేక సైనికులుగా మారాలని పటాన్ చెరు డీఎస్పీ ప్రభాకర్ పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిన్నారం మండలం ఐడిఏ బొల్లారం లోని సూర్యదేవర ఫంక్షన్ హాల్ లో మంగళవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఐడిఏ బొల్లారం ఇన్‌స్పెక్టర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డ్రైవర్లు, పరిశ్రమల ప్రతినిధులు, పాఠశాలల కరెస్పాండెంట్లు, సేవా సంస్థల సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. అనంతరం డ్రగ్స్‌కు దూరంగా ఉంటా%శీ% బాధ్యతగల పౌరులుగా ఉంటాం అంటూ ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్ వినియోగం ఎక్కడైనా కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని డీఎస్పీ ప్రభాకర్ సూచించారు. మత్తు పదార్థాల వ్యతిరేక పోరాటంలో పోలీస్ విభాగానికి ప్రజలు సహకరించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం, సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లారం సబ్ ఇన్‌స్పెక్టర్లు దశరథ, కృష్ణ రెడ్డి, ఇతర పోలీస్ సిబ్బంది, పరిశ్రమల ప్రతినిధులు, డ్రైవర్లు,



పాఠశాలల కరెస్పాండెంట్లు, సేవా సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చటి గ్రామాలను మున్సిపాలిటీలుగా మార్చే నిర్ణయం పై ప్రజాభిప్రాయ సేకరణ చేయాలి

**-నవ భారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్**

పటాన్ చేరు: జూన్ 25 (నివాస న్యూస్ ప్రతినిధి) పచ్చటి గ్రామాలను మున్సిపాలిటీలుగా మార్చే నిర్ణయం పై ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని నవ భారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ డిమాండ్ చేయడం జరిగింది. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని అనేక గ్రామాలను మున్సిపాలిటీలుగా మారుస్తూ ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయం సరికాదని ప్రజల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుంటే బావుండేదని మెట్టుశ్రీధర్ అభిప్రాయపడటం జరిగింది. గ్రామాలల్లో చిన్న సన్నకారు రైతులు రైతు కూలీల వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తున్నారని గ్రామ పంచాయతీ హెూదాను కొల్పోతే గ్రామీణ ఉపాధి హామీ పథకాలు వర్తించవని మరియు గ్రామ కంఠం భూములలో ఇంటి నిర్మాణం చేపట్టాలన్న వ్యవసాయ రుణాల విషయంలో వెసులుబాట్లు కోల్పోయే ప్రమాదం ఉందని కాబట్టి ప్రజల అభిప్రాయలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం ముందుకు సాగాలని మెట్టుశ్రీధర్ కోరడం జరిగింది.



## చేతి వృత్తి వస్తువుల ప్రదర్శన.అమ్మకాలను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి, మంత్రులు




**నివాస్ న్యూస్ ప్రతినిధి.**

ప్రతి సంవత్సరం బోనాలకు ముందు ఏర్పాటు చేసే చేతివృత్తుల మేళాలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సహకారంతో నేడు తెలంగాణ రాష్ట్ర సచివాలయం ప్రక్కన 30 స్టాళ్లతో



ఏర్పాటు చేసిన బిసి చేతి కులవృత్తుల వస్తువుల ప్రదర్శన, అమ్మకాలను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక పాడి పరిశ్రమ అభివృద్ధి మత్స్య క్రీడలు మరియు యువజన శాఖ మంత్రి వర్యులు "వాకిటి శ్రీహరి బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ , ఎమ్మెల్యేలు మరియు ముఖ్య నాయకులు.

# గోదావరి నీళ్ల దొంగలెవరో చర్చిద్దాం రా కేసీఆర్ కు సీఎం రేవంత్ సవాల్

**కృష్ణా, గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చ పెడదాం**
**నీ బోడి సలహాల వల్లే 2016లో బనకచర్లకు పునాదులు**
**నీళ్ల విషయంలో తెలంగాణకు మరణ శాసనం రాసిందే నువ్వు**
**కృష్ణాలో 299 టీఎంసీలకు ఒప్పుకున్నది నువ్వు కాదా?**
**నీ హయాంలోనే ముచ్చుమర్రి, రాయలసీమ లిఫ్టుకు జీవోలు**
**పోతిరెడ్డిపాడు పొక్క పెద్దది చేసినప్పుడు ఏం చేసినవ్??**
**చేసిన తప్పులకు ముఖం చెల్లక ఇప్పుడు ఫామ్‌హౌస్‌లో పడుకున్నవ్**
**మేం నీ లెక్క చేస్తలేం.. బనకచర్లపై కేంద్రాన్ని హెచ్చరించినం**
**ఏపీకి సహకరిస్తే సుప్రీంకోర్టులో తేల్చుకుంటామని చెప్పినం**
**బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనపై చర్చ పెట్టాలని రైతులకు పిలుపు**
**సెక్రటేరియెట్ వద్ద రైతు నేస్తం సభలో ప్రసంగం**




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 25

హైదరాబాద్,: గోదావరి, కృష్ణా జలాలపై అసెంబ్లీలో చర్చకు రావాలని బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. "గోదావరి నీళ్ల దొంగలెవరో తేలుద్దాం.. అసెంబ్లీలో చర్చకు సిద్ధమా..? ఎదురెదురుగా నిలబడి మాట్లాడుదాం.. ఎవరివి నిజాలు.. ఎవరు జీవోలు ఇచ్చిన్రు.. ఎవరు తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీసిన్రు.. ఎవరు ధోకా చేసిన్రు.. ఎవరు కట్టిన కాళేశ్వరం కూలేశ్వరం అయిందో చర్చించేందుకు సిద్ధమా?" అని సవాల్ చేశారు.

"ఒకరోజు గోదావరి, రెండో రోజు కృష్ణా జలాల మీద చర్చిద్దాం. ఇందుకోసం ప్రతిపక్ష నేతగా స్పీకర్‌కు మీరే లేఖ రాయండి. మీకు ఏ తారీఖు వీలవుతుందో అదే రోజు సమావేశాలు పెడదాం" అని చెప్పారు. రైతు భరోసా కింద 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా మంగళవారం సెక్రటేరియెట్ వద్ద 'రైతు నేస్తం' పేరుతో వేడుకలు నిర్వహించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సభలో సీఎం రేవంత్? రెడ్డి మాట్లాడారు. గోదావరి, కృష్ణా నీళ్లలో తెలంగాణకు మరణశాసనం రాసిందే కేసీఆర్ అని ఆయన మండిపడ్డారు. "కేసీఆర్ బోడి సలహాల వల్లే 2016లో బనకచర్లకు పునాదులు పడ్డాయి. 400 టీఎంసీలను బనకచర్లతో హంద్రీనీవాకు తరలించేందుకు ప్రణాళికలు అప్పుడే రూపొందాయి. ఈ విషయంలో తెలంగాణకు మరణ శాసనం రాసింది ముమ్మాటికీ కేసీఆరే. ఉమ్మడి రాష్ట్రానికి ఆనాడు బచావత్?ట్రిబ్యునల్ 811 టీఎంసీల కృష్ణా జలాలను కేటాయించింది.

రాష్ట్రం విడిపోయాక చంద్రబాబు నాయుడు దగ్గరికి పోయి వంగి వంగి దండాలు పెట్టి.. 512 టీఎంసీలు ఏపీకి అప్పగించి, 299 టీఎంసీలు మాకు సరిపోతాయంటూ సంతకం పెట్టింది నువ్వు (కేసీఆర్) కాదా..? 2018లో వ్యాప్కోస్‌ను నియమించింది నిజం కాదా..? ఇయ్యాల కాగితాలను శాసన సభ ముందు పెడతా.. నువ్వు చర్చకు సిద్ధంగా ఉన్నావా..? ఇది తెలంగాణకు శాశ్వత అన్యాయం కాదా..? నీ దిక్కుమాలిన సలహాల వల్లే ఈ దరిద్రం దాపురించిన మాట వాస్తవం కాదా..? రోజమ్మ పెట్టిన రాగి సంకటి, రొయ్యల పులుసు తిని రాయలసీమకు నీళ్లు తరలించుకుపోయి రత్నాలసీమ చేయండని చెప్పింది నువ్వు కాదా..?" అని నిలదీశారు.

మామ శకుని.. అల్లుడు శనీశ్వరుడు

తెలంగాణకు అన్యాయం జరిగితే తాము బీఆర్ఎస్ లెక్క చూస్తూ ఊరుకోబోమని, కేంద్రానికి గట్టిగా వార్నింగ్ ఇచ్చామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. "రేవంత్ రెడ్డి వచ్చాక బనకచర్ల మొదలుపెట్టినట్లు, చంద్రబాబు నాయుడుకు దగ్గరుండి నీళ్లు ఇస్తున్నట్లు.. దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారు. చంద్రబాబు నాయుడుతోనే ఉండాలనుకుంటే అక్కడనే ఉండేటోణ్ణి కదా. రాహుల్?గాంధీ ఆశీర్వాదం తీసుకొని ఇక్కడికి ఎందుకు వచ్చేటోడిని. కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రజా ప్రభుత్వం ఎందుకు తెచ్చేటోడిని. కేసీఆర్?లెక్క మేం చేయడం లేదు. కేంద్ర ప్రభుత్వానికి గట్టిగా చెప్పొచ్చినం. 'మీరు వాళ్లకు (ఏపీ) సహకరిస్తే సుప్రీం కోర్టులో కలుసుకుందాం.. మీ సంగతి, వాళ్ల సంగతి అక్కడ తేల్చుకుందాం' అని కేంద్రాన్ని హెచ్చరించినం.

ఇదీ మా చిత్తశుద్ధి. నువ్వా (కేసీఆర్) మమ్మల్ని ప్రశ్నించేది?" అని ఫైర్?అయ్యారు. "సచ్చిపోయిన పార్టీకి సంజీవని గోదావరి జలాలే.. సచ్చినోడిని బతికించేది గోదావరి జలాలే అని కేసీఆర్‌కు ఎవరో చెప్పారు. అసెంబ్లీలో అధికారం పోయింది. పార్లమెంట్ ఎన్నికల్లో డిపాజిట్లు పోయాయి. శాసన మండలికి పోటీ చేయడానికి అభ్యర్థులు దొరకలే. తెలంగాణలో బీఆర్ఎస్?పార్టీ చచ్చిపోయింది. ఆ సచ్చిన పాము గోదావరి జలాల సెంటిమెంట్‌తో మంటలు పెట్టి మళ్లీ బతుకుతుందట" అని మండిపడ్డారు. కేసీఆర్ శకుని మామ అయితే, ఆయన అల్లుడు హరీశ్?రావు శనీశ్వరుడు అని విమర్శించారు. "రైతులకు ఏం చేశారని మమ్మల్ని ప్రశ్నిస్తున్నారు. వాళ్లు రైతు బంధు ఇవ్వాలంటే కోకాపేటలో భూములు అమ్మారు. రైతు రుణమాఫీ చేయాలంటే ఔటర్ రింగ్ రోడ్డును తెగనమ్మారు. రైతుల పేరుమీద అప్పులు చేశారు... దోపిడీ చేశారు. కాళేశ్వరం పేరుమీద లక్ష కోట్ల రూపాయలు కొల్లగొట్టారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇద్దరి పాలనపై చర్చ పెట్టండి..

పదేండ్ల కేసీఆర్ పాలన, 18 నెలల తమ పాలన ఎలా ఉందో చర్చ పెట్టాలని రైతులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. "పదేళ్ల కేసీఆర్ పాలనను, 18 నెలల మా పరిపాలనను బేరీజు వేసుకోండి. చెట్ల కింద, పెండ్లిళ్ల దగ్గర.. దావత్‌లలో చర్చించండి. 2004లో సోనియా గాంధీ నాయకత్వంలో వైఎస్ఆర్ ప్రభుత్వం రైతులకు ఉచిత కరెంట్?ఇచ్చింది. కోట్లాది రూపాయల కరెంటు బిల్లులు మాఫీ చేసింది. ఇప్పుడు మా ప్రజా ప్రభుత్వం రైతులను మొదటి ప్రాధాన్యంగా తీసుకుంది" అని చెప్పారు. తమ ప్రభుత్వం 18 నెలల్లో 60 వేల ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, జీరో వడ్డీ రుణాలు, స్వయం సహాయక సంఘాలకు వ్యాపార అవకాశాలు కల్పించిందని పేర్కొన్నారు.

"మేం వ్యవసాయాన్ని పండుగలా మార్చాం. రైతును రాజుగా చేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. రాబోయే రోజుల్లో రాజీవ్ యువ వికాసం కార్యక్రమంతో యువతను ఆదుకునేందుకు కృషి చేస్తాం. మా ప్రజా ప్రభుత్వంలో మొదటి ప్రాధాన్యం రైతుల. ఆ తర్వాత ఆడబిడ్డలకు, తెలంగాణ ఉద్యమకారులకు, విద్యార్థులకు ప్రాధాన్యం. కేసీఆర్ ఎగవేసిన రూ.7,625 కోట్ల రైతు బంధు నిధులను మా ప్రభుత్వం ఏర్పడిన మొదటి మూడు నెలల్లోనే రైతుల ఖాతాల్లో వేశాం. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేశాం. మొదటి సంవత్సరంలోనే 25,35,964 మంది రైతులకు రూ.20,617 కోట్లు వారి ఖాతాల్లో వేసి, రూ.2 లక్షల వరకు రైతులపై ఉన్న రుణభారం నుంచి విముక్తి కల్పించాం.

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శాసనసభ సాక్షిగా 'రైతులు పండించిన వడ్లను మేం కొనం, ఇది మా బాధ్యత కాదు' అని చెప్పారు. మేం అధికారంలోకి వచ్చిన వెంటనే 'మీరు వరి పండించండి.. చివరి గింజ వరకు కొంటాం. కనీసం మద్దతు ధర ఇవ్వడమే కాదు, సన్న వడ్లు పండిస్తే రూ. 500 బోనస్ ఇచ్చి కొంటాం' అని మాట ఇచ్చి అమలు చేశాం. మా మాట నమ్మి రైతులు 2 కోట్ల 80 లక్షల టన్నుల వడ్లను ఉత్పత్తి చేసి దేశంలోనే మొదటి స్థానంలో తెలంగాణను నిలిపారు. మా ప్రభుత్వం సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వడమే కాకుండా వడ్ల పైసలు 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో వేసింది. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో వేలాది పాఠశాలలు మూతపడే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ నోటిఫికేషన్లు ఇవ్వక నిరుద్యోగులు రోడ్లెక్కారు.

కానీ మా ప్రభుత్వం వచ్చిన తర్వాత మొదటి సంవత్సరంలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం. వాళ్లు అదానీ, అంబానీలతో పోటీపడేలా వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నాం. వారితో వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయిస్తున్నాం. ఒక్క ఏడాదిలోనే రూ. 21 వేల కోట్లు జీరో వడ్డీ రుణాలు ఇప్పించాం. ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించడమే కాకుండా, వాళ్లతో వెయ్యి బస్సులను కొనిపించి ఆర్టీసీకి కిరాయికి ఇచ్చాం. 8వేల ఐకేపీ కేంద్రాలను ఆడబిడ్డల చేతుల్లో పెట్టాం. గ్రామాల్లో ఉన్న పాఠశాలలను "అమ్మ ఆదర్శ పాఠశాల" కింద ఆడబిడ్డల చేతుల్లో పెట్టి పిల్లల భవిష్యత్తుకు భద్రత కల్పించాం" అని వివరించారు.

పదేండ్లలో కృష్ణా నది మీద ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలే..

ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణా నది మీద కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిన ప్రాజెక్టుల్లో ఏ ఒక్కదానిని పదేండ్లలో బీఆర్ఎస్?ప్రభుత్వం పూర్తి చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. "పాలమూరు –రంగారెడ్డి ఎత్తిపోతల ఎడారిగా మారింది. కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్ సాగర్, ఎస్ఎల్బీసీ, సీతారామ, దేవాదుల, సమ్మక్క సారలమ్మ, ప్రాణహిత– చేవెళ్ల ఏ ప్రాజెక్టు చూసినా ఎక్కడికక్కడ ఆగిపోయాయి. ప్రాణహిత –చేవెళ్ల పేరు మార్చి, అంచనాలు పెంచి లక్ష కోట్లు కొల్లగొట్టిన కాళేశ్వరం మూడేండ్లకే కూలేశ్వరం అయింది.

లక్ష కోట్లు గంగలో కొట్టుకుపోయాయి" అని ఫైర్ అయ్యారు. తమ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టుకు 65 టీఎంసీల నీటి కేటాయింపులు తీసుకొచ్చిందని, సమ్మక్క సారలమ్మ ప్రాజెక్టు నీటి కేటాయింపుల కోసం ప్రధాని మోదీతో కొట్లాడుతున్నామని చెప్పారు. కేసీఆర్ వదిలేసిన తుమ్మిడిహెట్టిని కట్టి శ్రీపాద ఎల్లంపల్లి, శ్రీరామసాగర్‌కు నీళ్లు తెచ్చి ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేయడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం వదిలేసిన, నిర్లక్ష్యం వహించిన ప్రాజెక్టులను పూర్తి చేయడానికి నిరంతరం ప్రయత్నిస్తున్నామని తెలిపారు.

తెలంగాణకు కేసీఆర్ మరణశాసనం

ఉమ్మడి రాష్ట్రానికి బచావత్? ట్రిబ్యునల్ కేటాయించిన 811 టీఎంసీల కృష్ణా జలాల్లో తెలంగాణకు కేవలం 299 టీఎంసీల కేటాయింపులకే ఒప్పుకుని తెలంగాణకు మరణ శాసనం రాసింది కేసీఆర్?అని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. "ఆనాడు నువ్వు (కేసీఆర్) ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే చంద్రబాబునాయుడు రాయలసీమలో ముచ్చుమర్రి కట్టింది నిజం కాదా? నువ్వు అధికారంలో ఉన్నప్పుడే జగన్మోహన్ రెడ్డి ఇదే ప్రగతి భవన్‌లో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌కు జీవోలు ఇచ్చి టెండర్లు పిలిచింది నిజం కాదా..? నీ పాలనలోనే పోతిరెడ్డి పాడు పొక్కను పెద్దది చేసి రోజుకు 10 టీఎంసీల నీటిని తరలించుకపోవడానికి సంతకాలు చేసి ప్రణాళికలు అమలు చేసింది నిజం కాదా..? ఆధారాలతో సహా నేను వస్తా.. చర్చకు నువ్వు రా.

కృష్ణా నదిలో మనకు రావాల్సిన నీళ్లను శాశ్వతంగా ఆంధ్రప్రదేశ్‌కు తాకట్టు పెట్టి తెలంగాణ రైతాంగం మీద మరణ శాసనం రాసింది నువ్వు కాదా? చేసిన తప్పులకు ముఖం చెల్లక ఇప్పుడు ఫామ్‌హౌస్‌లో పండుకున్నవ్" అని ఫైర్ అయ్యారు. "వ్యవసాయం దండగ కాదు.. పండుగ. రైతే రాజు.. రైతుల కోసం ఎంతవరకైనా, ఎవరితోనైనా కొట్లాడతాం. తెలంగాణ రైతాంగానికి వ్యవసాయాన్ని లాభసాటిగా చేసే వరకు మా ప్రభుత్వం అండగా నిలబడుతుంది. రైతాంగ ఆశీర్వాదం ఉన్నోడే రాజు అవుతాడు. రైతులు తిరస్కరించినోడు ఎవడైనా రావణుడు అవుతాడు. అందుకే రావణాసురుడు అయిపోయి ఫామ్‌హౌస్‌లో నిద్రపోతున్నారు" అని కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. పదేండ్లు తామే అధికారంలో ఉంటామని, వ్యవసాయాన్ని పండుగ చేస్తామని చెప్పారు.

కేసీఆర్ రాష్ట్రాన్ని దివాలా తీయించారు..

కేసీఆర్ రాష్ట్రాన్ని దివాలా తీయించారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. "క్యాన్సర్ పేషెంట్ చూడడానికి బాగా కనిపించినా.. లోపల కిడ్నీలు, గుండె దెబ్బతిని, రక్తం తగ్గి, బీపీ పడిపోయి చనిపోయే ముందు ఎలా ఉంటాడో, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అలాగే క్యాన్సర్ బారిన పడినట్లుగా ఉంది. రూ.8.29 లక్షల కోట్ల అప్పుతో కేసీఆర్?రాష్ట్రాన్ని మాకు అప్పజెప్పారు. అదే సమయంలో కేసీఆర్?ఫ్యామిలీ మెంబర్లు మాత్రం ఆగర్భ శ్రీమంతులయ్యారు.

తెలంగాణ రాకముందు మీ ఆర్థిక పరిస్థితి ఏంటి? ఈరోజు మొయినాబాద్‌లో హరీశ్?రావుకు, జన్వాడలో కేటీఆర్‌కు ఫామ్‌హౌస్‌లు ఎలా వచ్చాయి? ఎర్రవల్లిలో కేసీఆర్‌కు 100 ఎకరాల ఫామ్‌హౌస్ ఎలా వచ్చింది? టీవీలు, పేపర్లు ఎలా పెట్టారు? వేల కోట్ల విలువైన ఆస్తులకు ఎలా అధిపతులయ్యారు? రాష్ట్రం ఎందుకు దివాలా తీసింది? రూ. 8 లక్షల కోట్ల అప్పు ఎలా అయింది?" అని ప్రశ్నించారు. కేసీఆర్?కుటుంబసభ్యులు నిజాం నవాబుల కన్నా ధనవంతులుగా మారితే, ఒకప్పుడు దేశంలోనే ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ ఈరోజు దివాలా తీసిందని దుయ్యబట్టారు.

# రైతు ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

**-అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా**
**-పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రతి రైతుకు రైతు భరోసా అందించాం**
**-పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**





పటాన్ చేరు: జూన్ 25 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

ప్రతి రైతు ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని.. అర్హులైన ప్రతి రైతుకి రైతు భరోసా నిధులు విడుదల చేయడం జరిగిందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని రైతులకు రైతు భరోసా నిధులు అందించడంలో కీలక పాత్ర పోషించిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా నిధులు విడుదలైన సందర్భంలో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని రైతులకు నిధులు విడుదల కాకపోవడంతో వెంటనే స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు.. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకుని వెళ్లి.. నిధులు విడుదల అయ్యేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. రైతు భరోసాతో పాటు ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించేలా సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లోనూ రైతాంగానికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. రైతు భరోసా నిధులు విడుదల చేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు, సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, శ్రీనివాస్, మల్లేష్ యాదవ్, మతిన్, మల్లేష్ యాదవ్, విఠల్ రెడ్డి, మాధవ రెడ్డి, బిక్షపతి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# కీసర నూతన ప్రోగ్రాం మానేజర్ 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ.



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూన్, 25 నివాస్ న్యూస్ ప్రతినిధి:- నూతన ప్రోగ్రాం మానేజర్ భూమా నాగేందర్ మేడ్చల్ జిల్లా కీసర మండల పరిధిలోని కీసర ప్రభుత్వ హాస్పిటల్ లో ఉంటున్న 108 వాహనాన్ని మేడ్చల్ జిల్లా నూతన ప్రోగ్రాం మానేజర్ భూమా నాగేందర్ గారు ఆకస్మిక తనిఖీ చేశారు, కీసర ప్రభుత్వ హాస్పిటల్ ఆవరణలో ఉన్న 108 వాహన సిబ్బంది పనితీరును పరిశీలించారు, అత్యవసర సమయంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించే పరికరాలు, వాటి పనితీరును గురించి 108 సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు,అత్యవసర మందుల స్టాక్ రికార్డును పరిశీలించారు, క్షత–గాత్రులకు మరియు రోగాలకు వైద్యం అందిస్తున్నా వైద్య పరికరాలను పరీక్షించి వాటి పనితీరును తెలుసుకున్నారు, కీసర 108 అంబులెన్స్ లో అన్ని రకాల వైద్య పరికరాలు, మరియు అత్యవసర మందులు అందుబాటులో ఉన్నాయి అని వారు తెలిపారు, కీసర 108 సిబ్బంది పనితీరు బాగుందని మెచ్చుకున్నారు, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న డెలివరీ మహిళలకు అంబులెన్స్ లోనే ప్రసవము చేయటం, మరియు క్షత–గాత్రులకు సరైన సమయంలో చికిత్స చేసి ప్రాణాలు కాపాడిన కీసర 108 సిబ్బంది ఈ.ఏం.టి చిత్రం రవి, పైలట్. రాంబాను అభినందించారు,

# విద్యా ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యార్థులుసమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి




హనుమకొండ జిల్లా జూన్, 25 నివాస్ న్యూస్ ప్రతినిధి:–డి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు అజ్మీర వెంకట్ హనుమకొండ : దేశవ్యాప్తంగా విద్య ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రభుత్వవిద్యారంగ సమస్యల పరిష్కారం కై విద్యార్థులు ఉద్యమించాలని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ లో డిఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు అజ్మీర వెంకట్ మాట్లాడుతూ ప్రపంచీకరణ ప్రభావంతో దేశవ్యాప్తంగా విద్యా వ్యవస్థను ప్రైవేటీకరణ చేసే ఆలోచనలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయని ప్రభుత్వ విద్య రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి ప్రైవేటు కార్పొరేటు సంస్థలను ఒప్పజెప్పే ప్రయత్నం చేస్తుందని వారు విమర్శించారు పేద బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థుల తల్లితండ్రుల దగ్గర లక్షలాది రూపాయలు దండుకుంటున్నారని విద్య పేద విద్యార్థులకు అందని ద్రాక్ష లాగా మరిందని వారు అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ విద్యరంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది ప్రభుత్వ విద్య వ్యవస్థను బలోపేతం చేయని ఎడల డిఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరిక జారీ చేశారు ఈ కార్యక్రమంలో అల్లెపు సాయి వర్ధన్ ఏ వంశీకృష్ణ బి భాస్కర్ రమేష్ చరణ్ గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు....

# మూడు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టండి ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 25

హైదరాబాద్స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. 2025, సెప్టెంబర్ 30 లోపు తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది.గ్రామ పంచాయతీ ఎన్నికలు సకాలంలో నిర్వహించాలంటూ దాఖలైన 6 పిటిషన్లపై హైకోర్టు విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్లపై 2025, జూన్ 23న హైకోర్టు ఇరువర్గాల వాదనలు విని తీర్పు రిజర్వ్ చేసింది.బీసీ రిజర్వేషన్ల వల్ల ఎన్నికల నిర్వహణ ఆలస్యమైందని, పంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి నెల రోజుల గడువు కావాలని విచారణ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం కోరింది. లోకల్ బాడీ ఎన్నికల నిర్వహణకు 60 రోజుల సమయం కావాలని రాష్ట్ర ఎన్నికల సంఘం హైకోర్టుకు తెలిపింది. ఇరువర్గాల వాదనల అనంతరం బుధవారం (జూన్ 25) జస్టిస్ టి.మాధవిదేవి తీర్పు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం, ఈసీ అభ్యర్థనను పరిగణలోకి తీసుకుని.. 2025, సెప్టెంబర్ 30లోగా అంటే మూడు నెలల్లోపు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని ఆదేశించారు. 30 రోజుల్లోగా వార్డుల విభజన చేయాలని సూచించారు. తెలంగాణలో 2024, జనవరి 31తో సర్పంచుల పదవి కాలం ముగిసిన విషయం తెలిసిందే. దాదాపు 15 నెలలు గడిచినప్పటికీ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో కొందరు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు తాజా ఆదేశాలతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రక్రియ మొదలు కానుంది.

# కొత్తగూడెం,లక్ష్మీదేవి పల్లి మండలాల ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

## ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేసిన నూతన కమిటీ



నివాస్ న్యూస్ కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, లక్ష్మీదేవి పల్లి నందు కొత్తగూడెం మండలం మరియు లక్ష్మీదేవి పల్లి మండలాల ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ మండల శాఖలను జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బిజ్జా శ్రీనివాస్,ఎన్.సత్యనారాయణ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్తగూడెం మండల కమిటీ అధ్యక్షులుగా పెండెకట్ల ప్రసాద్ ప్రధాన కార్యదర్శిగా వాసం నరేష్ బాబు,కోశాధికారిగా సోందె ఆంజనేయులు మహిళా కార్యదర్శి పోడియం పార్వతి లను ఎన్నుకున్నారు. అదేవిధంగా లక్ష్మీదేవి పల్లి మండల కమిటీ అధ్యక్షులుగా ఈసాల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శిగా కారం కృష్ణయ్య, కోశాధికారిగా చీమల అచ్చయ్య, మహిళా కార్యదర్శిగా చీమల వెంకటరమణ,కార్యవర్గ సభ్యులు వై శ్రీకాంత్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండలాల నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏటిఏ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు చీమల సత్యం,కంగాల భాస్కర్ (రాష్ట్ర మల్టీమీడియా కార్యదర్శి ), ముడిగ సమ్మయ్య దొర (రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి), తోలెం వెంకటేశ్వర్లు(జిల్లా ఉపాధ్యక్షులు),కొర్స చిట్టి బాబు ( జిల్లా కార్యదర్శి), మండారి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు సద్వినియోగం చేసుకోవాలి:ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్

## ఐటీడీఏ ఏజెన్సీ ఏరియా పరిధిలో మండలాలలోనీ గ్రామాలలో క్యాంపులు నిర్వహణ

నివాస్ న్యూస్ భద్రాచలం



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దార్తి అబాజాన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ యోజన క్యాంపులు ఐటీడీఏ ఏజెన్సీ ఏరియా పరిధిలో 07 మండలాలలో 07 గ్రామాలలో క్యాంపులు నిర్వహించి సంబంధిత అధికారుల ద్వారా గ్రామసభలలో గిరిజనులు వివిధ పథకాలకు నమోదు సంబంధించిన కార్డుల రిపోర్టు అధికారుల ద్వారా తెప్పించడం జరిగిందని, ఐటిడిఏ ప్రాజెక్ట అధికారి బి. రాహుల్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ఏజెన్సీ ఏరియా పరిధిలోని మండలాలు బూర్గంపాడు, చర్ల, పాల్వంచ,సుజాతనగర్, ఆళ్లపల్లి, అశ్వరావుపేట మరియు ములకలపల్లి మండలాలలో గ్రామ పంచాయతీ, ఎంపీపీ పాఠశాలలో 7 సదస్సులు నిర్వహించడం జరిగిందని, ఈ సదస్సులకు 925 మంది గిరిజనులు పీఎం కిషన్, ఆధార్ కార్డులు,ఆయుష్మాన్ భారత్ కార్డులు,జన్ధన్,కుల సర్టిఫికెట్లు, ఎన్ఆర్ఈజీఎస్ కార్డుల కోసం పేర్లు నమోదు చేయడం జరిగిందని ఆయన అన్నారు. వివిధ మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు, తాసిల్దారులు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, పంచాయతీ సెక్రటరీలు మీసేవ సెంటర్ ప్రతినిధుల ద్వారా రిజిస్ట్రేషన్ కార్యక్రమం చేయించడం జరిగిందని ఆయన అన్నారు.

# పెద్ద పెద్ద మాటలు మాట్లాడిన హరీష్ రావు సర్వేనెంబర్ ఒకటి కోసం ఎందుకు మాట్లాడలేదు



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 25

కాంగ్రెస్ బి ఆర్ ఎస్ నాయకుల్లారా ఇది మీకు గుర్తుందా జిన్నారం సర్వే నంబరు ఒకటి. లో దౌర్జన్యంగా పేద రైతుల భూములు లాక్కున్న మొన్నటి వరకు ఉన్న బి ఆర్ ఎస్ ప్రభుత్వం మొన్న జిన్నారం హరీష్ రావు వచ్చి పెద్ద పెద్ద మాటలు మాట్లాడిన హరీష్ రావు సర్వేనెంబర్ ఒకటి కోసం ఎందుకు మాట్లాడలేవు మరి ఈరోజు జిన్నారంలో పాలాభిషేకాలు చేసుకుంటున్నా కాంగ్రెస్ నాయకుల్లారా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం జిన్నారం సర్వే నెంబరు ఒక్కట్లో పేదల భూములు లాక్కునప్పుడు మీరు జిన్నారం వచ్చి మా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పేదల భూములు పేదలకు ఇప్పిస్తామన్న నాయకులు ఏడ పండుకున్నారు మీరు ఇచ్చిన హామీ ఏమైంది లిఎప్పుడైనా సరే రైతుల పక్షాన నిలబడేది బిజెపి నాయకులు కార్యకర్తలు మాత్రమే కాంగ్రెస్ బి ఆర్ ఎస్ దొందుదొందే రైతుల మీదదొంగ ప్రేమ చూపకండి రైతుల పక్షాన నిలబడండి

# సమ్మె నోటీసు అందజేత

గిద్దలూరు : నివాస్ న్యూస్ ప్రతినిధి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జులై 9న నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మెలో తాము పాల్గొంటున్నట్లు మధ్యాహ్న భోజన పథకం కార్మికులు తెలిపారు. ఈ మేరకు విద్యాశాఖ కార్యాలయంలోని డేటా ఎంట్రీ ఆపరేటర్ భాస్కర్‌కు బుధవారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం పథకం కార్మిక సంఘం నాయకులు ఎ.కుమారి, ఎన్.లక్ష్మీదేవి, టి. నరసమ్మ మాట్లాడుతూ దేశవ్యాప్త సమ్మెలో మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులందరూ పాల్గొంటున్నట్లు తెలిపారు.

# ప్రతిపక్షంలో ఉండేసరికి బి ఆర్ఎస్ కి మహిళల సమస్యలు, ప్రజలు ప్రజా సంక్షేమం భలే గుర్తుకొస్తాయి :తోట దేవి ప్రసన్న



నివాస్ న్యూస్ చుంచు పల్లి

మహిళలకు తెలంగాణ వచ్చాక ఎలాంటి ఆదరణ లభించలేదు. సంక్షేమ పథకాల నుంచి మొదలుకొని క్యాబినెట్ బెర్తుల దాకా అడుగడుగునా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్యాయమే చేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న అధ్యక్షతన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ లో కొత్తగూడెం నియోజకవర్గ స్థాయి మహిళా కాంగ్రెస్ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తోట దేవి ప్రసన్న.. మాట్లాడుతూ.... కెసిఆర్ కు కేటీఆర్ కు హరీష్ రావుకు కవితకు 10 సంవత్సరాలు మహిళలు గుర్తురాలే. తెలంగాణ ప్రజలు గుర్తు రాలే తెలంగాణలో ప్రజల యొక్క కష్టాలు సమస్యలు గుర్తురాలే ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత 10 సంవత్సరాల లో మీ జాలి హృదయం ఎక్కడికి పోయింది.మీరు ఇచ్చిన మాటలు ఎక్కడికిపోయినాయ్. మహిళలకు తెలంగాణ వచ్చిన తర్వాత మీరే కదా రాజ్యమేలుంద్రు..... మహిళ ఆదరణ లభించకపాయే మహిళా పథకాలు సంక్షేమం విస్మరించింద్రు కనీసము మీ క్యాబినెట్లో మహిళలకు స్థానము ప్రతిపక్షముగా మేము కాంగ్రెస్ వాళ్ళం పోరాడితేనే ఇచ్చారు మీరు మర్చిపోయారేమో కానీ. కాంగ్రెస్ పార్టీ అట్ల కాదు 2023 డిసెంబర్ 7న గద్దెక్కిన కాంగ్రెస్ స్త్రీ సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తుంది ఆడబిడ్డల మొహాల్లో నవ్వులు చూస్తా వున్నారు కాంగ్రెస్ సర్కార్ మహిళలకు పెద్దపిట్ట వేసింది సీతక్క సురేఖ అక్క లాంటి వాళ్లకు క్యాబినెట్లో అవకాశం దక్కింది కార్పొరేషన్ లో మరింత మంది మహిళలను తీసుకోవడం జరిగింది బీసీ కమిషన్ గా మహిళా సభ్యులను చేర్చుకోవడం జరిగింది మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణమే కాకుండా మహిళలను ఓనర్లుగా చేసినటువంటి ఘనత కాంగ్రెస్కే దక్కింది మహిళలను వ్యాపారవేత్తలుగా పరిశ్రమకవేత్తలుగా తీర్చిదిద్దుతూ వడ్డీ లేని రుణాలను అందిస్తున్నది 200 యూనిట్ కరెంటు తో పాటు సన్న బియ్యాన్ని 500 సబ్సిడీ గ్యాస్ ను అందిస్తున్నది..ఇవేవీ పాపం బి ఆర్ఎస్ కళ్ళకు కనిపియ్యట్లే వాళ్లకు పచ్చకామెర్లు వచ్చినాయి. కాబట్టి పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతున్నటువంటి చోట లీడర్లు బడా లీడర్లు.... చెప్పినవి చెప్పనివి అన్నిటిని కూడా ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తూ అప్పులలో కూరుకుపోయిన ఇచ్చినటువంటి హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ఇందిరమ్మ ఇళ్ల కేటాయిస్తూ..మహిళా క్యాంటీన్లతో పాటు చెప్పినవి చెప్పనివి అన్నిటిని కూడా అందిస్తూ మహిళా అభ్యున్నతికి పాటుపడుతున్నటువంటి కాంగ్రెస్ ప్రజా పాలనలో ఇంద్రమ్మ రాజ్యంలో మహిళా సోదరీమణులు అందరూ కూడా సంతోషంగా ఉన్నారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలే మహారాణులుగా కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం కాయం ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కొల్లు పద్మ , మహిళా కాంగ్రెస్ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ బోడ దివ్య, మహిళా కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కళ్యాణి, హైమా,రమాదేవి,శారద, పద్మ, విద్య, అరుణ, శ్రీలక్ష్మి భవాని,విజయలక్ష్మి,పద్మ, శ్రీలత రెడ్డి, సుశీల, రాజేశ్వరి,రజనీ,వార్డు మెంబర్ మాజీ సర్పంచులు మహిళా కాంగ్రెస్ కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ తెలంగాణకు ఐఏఎస్ ఆమ్రపాలి



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 25

ఐఏఎస్ అధికారి ఆమ్రపాలి కి క్యాట్ శుభవార్త చెప్పింది. ఏపీ నుంచి తిరిగి మళ్లీ తెలంగాణకు కేటాయించింది. ఈ మేరకు మంగళవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, కొన్నినెలల క్రితం ఏపీ, తెలంగాణ కేడర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. తెలంగాణలో పనిచేస్తున్న ఏపీ కేడర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను ఆంధ్రప్రదేశ్‌లో రిపోర్టు చేయాలని ఆదేశించింది. తమను తెలంగాణకే కేటాయించాలన్న పలువురి అభ్యంతరాలనూ తోసిపుచ్చింది. కేంద్రం ఆదేశాలతో తెలంగాణలో పనిచేస్తున్న ఐఏఎస్ అధికారులు ఆమ్రపాలి కాట, రొనాల్డ్ రోస్, వాకాటి కరుణ, వాణీప్రసాద్, ప్రశాంతి ఏపీలో విధులు నిర్వర్తించారు. తాజాగా మళ్లీ ఆమ్రపాలిని తెలంగాణకు కేటాయించడం చర్చనీయాంశంగా మారింది. తెలంగాణలో ఆమ్రపాలి కాట గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా పనిచేశారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 25

ఏబిఎన్ ఆంధ్రజ్యోతి మీడియా సంస్థల చైర్మన్ రాధాకృష్ణ ఫోన్ నంబర్లను ట్యాప్ చేసినట్లు గుర్తించిన సిట్ అధికారులువిచారణకు రావాలని రాధాకృష్ణకు సూచించిన అధికారులు నోటీసులు పంపిస్తే వీలును బట్టి వచ్చి వాంగ్మూలం ఇస్తానని సిట్ అధికారులకు చెప్పిన రాధాకృష్ణ

# ఇందిరాగాంధీ ఎమర్జెన్సీని మరిపిస్తున్న మోడీ అప్రకటిత, నియంతృత్వ పాలనబిజెపి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.టీ ఉప్పలయ్య పిలుపు





హనుమకొండ జిల్లా జూన్, 25 నివాస్ న్యూస్ ప్రతినిధి హనుమకొండ: 50 ఏళ్ల నాటి ఇందిరా గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన ఎమర్జెన్సీని, నేటి బిజెపి మోడీ ప్రభుత్వం మరిపిస్తుందని సిపిఎం జిల్లా నాయకుడు టీ ఉప్పలయ్య విమర్శించారు.ఈరోజు జూన్ 25న సిపిఎం హనుమకొండ వేస్ట్ కమిటీ ఆధ్వర్యంలో " 50 ఏళ్ల కాంగ్రెస్ ఎమర్జెన్సీ - మోడీ ప్రభుత్వ పాలన" అనే అంశంపై సిపిఎం పార్టీ హనుమకొండ వెస్ట్ మండల కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ సిపిఎం పార్టీ కార్యాలయంలో కడియాల ప్రసాద్ అధ్యక్షతన సదస్సు నిర్వహించడం జరిగింది. 1975 జూన్ 25న ప్రవేశపెట్టిన నియంతృత్వ ఎమర్జెన్సీ పాలన పూర్తయి నేటికీ 50 సంవత్సరాలు అవుతుందని సిపిఎం జిల్లా నాయకులు టీ ఉప్పలయ్య అన్నారు.ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క దుష్ట నియంతృత్వ పాలన వలన, దాని ఆర్థిక విధానాల ఫలితంగా, పెరిగిపోతున్న నిరుద్యోగం, అధిక ధరలు, పెద్ద ఎత్తున పెరిగిపోయి ప్రజలు అసంతృగుతున్న సమయంలో 1960 నుండి 71 వరకు అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ గుత్తాధిపత్యం దెబ్బతిని దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో కాంగ్రెస్ ఓడిపోయి ప్రతిపక్ష ప్రభుత్వాలు ఏర్పడ్డాయని టీ ఉప్పలయ్య అన్నారు. కేవలం ఇందిరాగాంధీ తన ప్రధానమంత్రి సీట్ కోసం, ప్రభుత్వం కోసం దేశంలో ఎమర్జెన్సీని పెట్టి ప్రతిపక్ష నాయకులను కమ్యూనిస్టు నాయకులను జైల్లో పెట్టి పత్రికలపై దాడి చేసి ఏమాత్రం ప్రజాస్వామ్యకు లేకుండా చీకటి రాజ్యంగా మార్చిందని ఉప్పలయ్య అన్నారు నేడు 11 సంవత్సరాలుగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అప్రకటిత ఎమర్జెన్సీ పరిస్థితి నడుస్తుందని అన్నారు. నేడు భారతదేశంలోప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి బిజెపి మతోన్మాద ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న రచయితలు, చరిత్రకారులు, మేధావులను, భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 21 జీవించే హక్కును, ఆర్టికల్ 19 వాక్ స్వతంత్రపు హక్కును లేకుండా చేస్తూ ఒక నియంతృత్వ ప్రభుత్వాన్ని నడుపుతున్నారని వి వీరన్న సిపిఎం మండల కార్యదర్శి విమర్శించారు కులాల పేరుతో. మతాల పేరుతో, ప్రజల మధ్య చిచ్చుపెట్టి దేశ ఐక్యతకు భంగం కలిగిస్తున్నారని, కార్మిక చట్టాలు ని రద్దుచేసి కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చిందని, భారత రాజ్యాంగ ని రద్దు చేసి మనుధర్మ శాస్త్రాన్ని రాజ్యాంగం స్థానంలో తీసుకురావాలనిఇలాంటి ప్రమాదకర పరిస్థితి ని ఎదుటికోవడానికి ప్రజలు అప్రమత్తతో ఉండాలని టీ ఉప్పలయ్య అన్నారు ఈ యొక్క కార్యక్రమానికి హనుమకొండ వెస్ట్ మండల కమిటీ కార్యదర్శి వాంకుడు వీరన్న, పాల్గొని మాట్లాడడం జరిగింది. అదేవిధంగా రవీంద్ర చారి రాధిక రమేష్ సబితా స్వప్న శృతి మానస సాంబయ్య పాల్గొన్నార. హనుమకొండ వాంకుడోత్ వీరన్న మండల కార్యదర్శి హనుమకొండ.

# సంగారెడ్డి జిల్లా బిజెపి కార్యాలయంలో వికసిత్ భారత్



సంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ జూన్ 25



ఈసందర్భంగా మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలన సందర్భంగా సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో మాకీ నాంపే ఏక్ పెడ్ కార్యక్రమం సందర్భంగా పండ్ల మొక్కలు పూల మొక్కలు వివిధ ఔషధాల మొక్కలు నాటిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి చెవిల్లే మాజీ ఎమ్మెల్యే రత్నం అన్నమరియు రాష్ట్ర నాయకులు రాజేశ్వరరావు థిశ్ పాండే . నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు విజయ పాల్ రెడ్డి. జిల్లా ప్రధాన కార్యదర్శిలు రాజశేఖర్ రెడ్డి మాణిక్ రావు మరియు రాష్ట్ర జిల్లా నాయకులు అసెంబ్లీ కన్వీనర్లు వివిధ మండలాధ్యక్షులు మహిళా మోక్ష నాయకురాలు తదితరులు పాల్గొన్నారు

# పచ్చటి గ్రామాలను మున్సిపాలీటీలుగా మార్చే నిర్ణయం పై ప్రజాభిప్రాయ సేకరణ చేయాలి

## నవ భారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్

సంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ జూన్ 25



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలో పలు మండలాలను మున్సిపాలిటీ పేరిట రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు కష్టాలు తెచ్చిపెట్టే పరిస్థితి నెలకొందని పచ్చటి గ్రామాలను మున్సిపాలీటీలుగా మార్చే నిర్ణయం పై ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని నవ భారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ డిమాండ్ చేయడం జరిగింది పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని అనేక గ్రామాలను మున్సిపాలిటీలుగా మారుస్తూ ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయం సరికాదని ప్రజల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుంటే బావుండేదని మెట్టుశ్రీధర్ అభిప్రాయపడటం జరిగింది గ్రామాలల్లో చిన్న సన్నకారు రైతులు రైతు కూలీలి వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తున్నారని గ్రామ పంచాయతీ హెూదాను కొల్పోతే గ్రామీణ ఉపాధి హామీ పథకాలు వర్తించవని గ్రామ కంఠం భూములలో ఇంటి నిర్మాణం చేపట్టాలన్న వ్యవసాయ రుణాల విషయంలో వెసులుబాట్లు కోల్పొయే ప్రమాదం ఉందని కాబట్టి ప్రజల అభిప్రాయలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం ముందుకు సాగాలని మెట్టుశ్రీధర్ కోరడం జరిగింది జాయింట్ మెదక్ జిల్లా మెట్రో రైల్వే సదన్ సమితి మెంబర్ 9032181597

# మంత్రి నారాయణ ని కలిసిన కావలి ఎమ్మెల్యే.

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 25



కావలి పట్టణ నడిబొడ్డున మాగుంట పార్వతమ్మ ట్రంక్ రోడ్డు పై ఏర్పాటు చేసిన బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, కాపు జాతి ఆణిముత్యం వంగవీటి మోహన రంగా కాంశ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జులై 2వ తేదీన జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనవలసినదిగా రాష్ట్ర మున్సిపల్,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి కావలి కాపు నేతలు, వంగవీటి మోహన రంగా అభిమానులు విజయవాడ లోని మంత్రి కార్యాలయంలో బుధవారం కలిసి ఆహ్వానించారు. తప్పక విచ్చేస్తానని మంత్రి ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు..

# గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

యర్రగొండపాలెం : మండల పరిధిలోని తమ్మడపల్లి, గుర్రపుశాల గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని సచివాలయాల వద్ద రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి ధనేశ్వర్ నాయక్ మాట్లాడుతూ ఈ క్రాప్ బుకింగ్ ప్రాముఖ్యత, ఫసల్ బీమా ప్రీమియం గురించి వివరించారు. రైతులు ఖరీఫ్ సీజన్‌లో వేయబోయే పంటలకు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి పొందడానికి తీసుకోవాల్సిన చర్యలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది షేక్ సూరజ్ బాషా, మణికుమార్ ,రైతులు పాల్గొన్నారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదంమృతుల సంఖ్యను ప్రకటించిన గుజరాత్



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 25

జూన్ 12న అహ్మదాబాద్ లో జరిగిన విమాన ప్రమాదంలో మృతుల సంఖ్యను నేడు గుజరాత్ ప్రభుత్వం ప్రకటించింది. అహ్మదాబాద్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నుంచి లండన్ గాట్విక్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా ఫ్లైట్ %ూ×%171, బోయింగ్ 787–8 డ్రీమ్‌లైనర్, టేకాఫ్ అయిన కొన్ని సెకన్లలోనే మేఘనీనగర్‌లోని బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంపై కూలిపోయింది. ఈ ప్రమాదంలో 275 మంది మరణించినట్టుగా ప్రభుత్వం పేర్కొంది. ప్రమాద సమయంలో విమానంలోని 242 మందిలో ప్రయాణికులు, సిబ్బంది సహా 241 మంది మరణించగా.. 34 మంది భవనంలోని విద్యార్థులు, స్థానికులని తెలిపింది. ఒక్క భారతీయ సంతతి బ్రిటిష్ పౌరుడు విశ్వాస్ కుమార్ రమేష్ (సీట్ 11A) మాత్రమే ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడ్డాడు. మృతుల్లో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపాణితోసహా 120 మంది పురుషులు, 124 మంది మహిళలు, 16 మంది చిన్నారులు ఉన్నారు. డీఎన్ఏ పరీక్షల ద్వారా ఇప్పటి వరకు 256 మృతదేహాలను గుర్తించి, బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఘటనపై ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసి, మూడు నెలల్లో నివేదిక సమర్పించాలని ఆదేశించింది. టాటా గ్రూప్ మృతుల కుటుంబాలకు రూ. 1 కోటి చొప్పున పరిహారం, గాయపడినవారి వైద్య ఖర్చులను భరిస్తామని ప్రకటించింది.

# అనిశాకు పట్టుబడ్డ అవినీతి ఎస్ ఐ




నాగర్ కర్నూలు జిల్లా నివాస్ న్యూస్ జూన్ 25 నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పోలీస్ స్టేషన్ పై అనిశా అధికారుల దాడి 10 వేలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖకు చిక్కిన రెండవ ఎస్సై రాంచందర్ జీ గుండూరు గ్రామానికి చెందిన నంబి వెంకటయ్యకు చెందిన భూవివాదం కేసు రాజీ కోసం 20 వేలు డిమాండు చేసిన ఎస్ఐ అనిశాని ఆశ్రయించిన బాధితుడు, ఈ రోజు ?10వేలు ఇస్తుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు

# హత్యకు పాల్పడిన శివ తల్లి సంతోషి మాట్లాడుతూ




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 25

మ్యాటర్ అంతా అమ్మాయి దగ్గరే ఉంది. అమ్మాయి బయటపడితే అసలు విషయం తెలుస్తోంది. అంజలిని చంపడం నా వరకు కరెక్టే. మేము తప్పు చేయలేదు.. తప్పంతా ఆ అమ్మాయిది. నాకేం టెన్షన్ లేదు ఈరోజు కాకపోతే రేపు వెళ్లి నా కొడుకులను తీసుకొచ్చుకుంటా.అంజలిని చంపడం తప్పు కాదు. ఆమె మా ఇంటి మీదికి రావడం, మాపై కేసు పెట్టడం తప్పు. ఆమెను చావగొట్టడం కరెక్ట్, ఆమె చావడమే కరెక్ట్. మేము పోలీస్ స్టేషన్ లో తప్పు ఒప్పుకొని.. మా బాబును మా ఇంటికి తీసుకొచ్చాం. ఆ అమ్మాయి బయటికి ఎందుకు ఎలా వచ్చింది. అమ్మాయి నా కొడుకును పిలిచిందా లేదా నాకు తెలియదు." అని సంచలన వ్యాఖ్యలు చేసింది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామాలు




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్25

2023 నవంబర్ 15 నుంచి 30వరకు భారీ సంఖ్యలో ఫోన్లు ట్యాప్ ఏకంగా 4013 ఫోన్లు ట్యాప్ చేసిన ప్రణీత్ రావుఅండ్ టీం 618 మంది రాజకీయ నేతల ఫోన్లు ట్యాప్ అన్నీ రాజకీయ పార్టీల నాయకులు, ఐఏఎస్ .ఐపిఎస్ పారిశ్రామికవేత్తలు, జర్నలిస్టుల ఫోన్లు ట్యాప్ రేవంత్‌రెడ్డి,పొంగులేటి, బండిసంజయ్,ఈటల ఫోన్లు ట్యాప్.

# మహిళా ఉద్యోగులను లైంగికంగా వేధిస్తున్న చీఫ్ ఇంజినీర్

హైదరాబాద్, నివాస్ న్యూస్ జూన్ 25 పంచాయతీ రాజ్ శాఖలోని క్వాలిటీ కంట్రోల్ విభాగంలో చీఫ్ ఇంజినీర్ మమ్మల్ని వేధిస్తున్నాడు అంటూ మంత్రి సీతక్క, ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్‌కు ఫిర్యాదు చేసిన మహిళా ఉద్యోగులు మహిళా ఉద్యోగులను వేధించడం, పగలు, రాత్రి వీడియో కాల్స్ చేసి వేధిస్తున్నాడు అంటూ ఫిర్యాదు వెంటనే అతనిపై చర్యలు తీసుకోవాలని కోరిన మహిళా ఉద్యోగులు.



To
The Hon'ble Minister,
Panchayath Raj & Rural Development,
Telangana,
Hyderabad.

Representation

Respected Madam,

Sub: QC staff- finding difficult to work in uncertain, doubtful atmosphere in QC section-Reg

This is to bring to your kind notice that the QC wing of this office is facing difficulties in discharging duties due to the continuous harassment, doubtfulness, video calls, and harsh words of CQCO which we are unable to tolerate.

He keeps on calling on video especially to the ladies and he intends to tour the districts where there are lady SQCOs particularly. Though the distance is 100kms from Hyderabad, he intends to stay at night, which is causing lot of difficulty to the family life of lady officers. He often uses inconvenient words with lady officers others.

In the past we were used to submit the reports as soft copies, where the proforma was also simple. Now he keeps on changing the proforma and insists to submit the hard copies which go to around 10 pages for single work, where we don't have any provision for stationary.

It is known fact that the vehicles bills are not paid for the past 18 months, but he still insists us to inspect only 02 works per day, due to which we are forced not to see nearby works in the same GP, causing lot of financial burden and indirectly causing lot of pendency in the district.

The office staffs working directly under him are also facing lot of difficulty in discharging duties due to his ambiguous decisions, Due to which two lady JQCOs namely swetha jetti & M.Revathi already left the job and the present staff are continuously going on long leaves, due to avoid his harassments. After returning from leave of lady JQCOs, he is not endorsing their joining reports and harassing them.

His PA & Computer operator are forced to work on his laptop by making them sit beside him which is very inconvenient for them & sometimes asked them to close the door.

He also creates unhealthy atmosphere among the staff by spreading rumors by dividing the unity.

In this regard, we all would like to represent that it has become very difficult to work under his control in head office/ field.

Thanking you Madam for your kind consideration.

Yours faithfully,

1. P. Chamundeswari SQCO J. Gadwal
2. M. Jyothi SQCO Siddipet & Medak
3. J. Kalna Sree SQCO, Vikarabad / R.R.
4. M. Sreelatha, SQCO, Medchal & SRD
5. V. Sandhya, JQCO, O/o CRD.
6. M. Aruna, JQCO, Medak.
7. Nazia Naseeb PA to CQCO O/o Commissioner PR & RD
8. P. Harikrishna - JQCO - Palgdi
9. A. - JQCO - Jangaon
10. - SQCO, Nagar Kurnool
CA. Krishna Rao
11. K. Santhosh Reddy JQCO Siddipet

# ఇల్లందు సిఐ సస్పెండ్ ఉత్తర్వులు జారీ!



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ జూన్ 25

ఇల్లందు సిఐ సస్పెండ్... ఉత్తర్వులను జారీ చేసిన మల్టీ జోన్–1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి భార్య భర్తల మధ్య వివాదం కేసులో భర్త తల్లిదండ్రులతో దురుసుగా ప్రవర్తించి వారి హక్కులకు భంగం కలిగించినందులకు గాను మల్టీ జోన్–1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ఐపిఎస్ ఇల్లందు సీఐ సత్యనారాయణను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులను జారీ చేసారు పోలీసు అధికారులు గానీ,సిబ్బంది గానీ ఎవరైనా పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో అమర్యాదగా ప్రవర్తిస్తే శాఖా పరమైన విచారణ జరిపి క్రమశిక్షణా చర్యలు తప్పవని ఈ సందర్భంగా తెలియజేసారు. మరింత సమాచారం తెలియల్సి ఉంది.

# ఘోర రోడ్డు ప్రమాదం




జయశంకర్ భూపాలపల్లి జిల్లా నివాస్ న్యూస్ జూన్ 25

చిట్యాల మండలం చింతకుంట రామయ్య పల్లె గ్రామ శివారులో బైకును ఎదురుగా ఢీకొట్టిన డీసీఎం వ్యాన్ .. ఇద్దరు స్పాట్ డెడ్. మృతి చెందిన ఇద్దరు వ్యక్తులు చింతకుంటరామాపల్లెకు చెందిన వారిగా గుర్తింపు.. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# జియో, అదానీ గ్రూప్‌ల మధ్య కీలక ఒప్పందం




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 25

అదానీ టోటల్ గ్యాస్ లిమిటెడ్ (ఏ టి జి ఎల్), రిలయన్స్ జియో బిపి కీలక ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఇందులో భాగంగా ఎంపిక చేసిన ఏ టి జి ఎల్ స్టేషన్లలో జియో బిపి పెట్రోల్, డీజిల్ అందించనుండగా, జియో స్టేషన్లలో ఏ టి జి ఎల్ సి ఎన్ జి . యూనిట్లు ఏర్పాటు చేయనున్నారు. కొత్త స్టేషన్లు ఏర్పాటు చేయకుండా, ఇప్పటికే ఉన్న వాటిని వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. వ్యాపార నిపుణులు ఈ నిర్ణయాన్ని స్మార్ట్ స్టెప్‌గా అభివర్ణిస్తున్నారు.

# భార్యను చంపి ప్రియురాలితో విదేశాల్లో సెటిల్

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 25

అవ్వాలనుకున్న బ్యాంక్ ఉద్యోగి తిరుమలరావు సర్వేయర్ హత్య విషయంలో బయటపడుతున్న సంచలన విషయాలు తన భార్యకు పిల్లలు పుట్టకపోవడంతో ఐశ్వర్యను పెళ్లి చేసుకొని, ముందుగా లడఖ్ వెళ్లి అక్కడినుండి విదేశాలకు వెళ్లి సెటిల్ అవుదామని, అందుకోసం విమాన టిక్కెట్లు కూడా సిద్ధం చేసుకున్న తిరుమలరావు దానికి అడ్డుగా ఉన్న భార్యను చంపేద్దామని నిర్ణయించుకోగా, భర్త కుట్రను ముందే పసిగట్టిన భార్య జాగ్రత్త పడడంతో, తేజేశ్వర్ ను చంపుదామని నిర్ణయించుకున్న తిరుమలరావు రూ. 20 లక్షలు లోన్ తీసుకొని అందులో రూ. 2 లక్షలు తేజేశ్వర్ ను హత్య చేసిన గ్యాంగుకు ఇచ్చాడని, మిగతా రూ. 18 లక్షలు సీజ్ చేశామని తెలిపిన పోలీసు అధికారులు తన తల్లి, చెల్లికి తిరుమలరావుతో ఉన్న సంబంధం నచ్చక పలుమార్లు వారిని ఐశ్వర్య అన్న నవీన్ తిట్టేవాడని తెలిపిన స్థానికులు ఇటీవల ఇంట్లో జారిపడి



మరణించాడని తెలిపిన ఐశ్వర్య అన్న నవీన్ మృతిపైన కూడా అనుమానాలు ఉన్నాయని, ఆ కోణంలో కూడా విచారణ జరుపుతామని తెలిపిన పోలీసులు

# ఎక్కడి సమస్యలు అక్కడే

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 25

పల్లెలకు నిధులు విడుదల చేయని ప్రభుత్వం శిక్షలేమో పంచాయతీ కార్యదర్శులకు కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై భగ్గుమంటున్న జనం అప్పులు చేసి గ్రామాల్లో ప్రాథమిక సమస్యలు పరిష్కరిస్తున్న కార్యదర్శులు ప్రభుత్వం నిధులివ్వడం లేదంటే చర్యలకు దిగుతున్న ఉన్నతాధికారులు డీజిల్‌కు పైసలు లేక పలు గ్రామాల్లో మూలనపడ్డ జీపీ ట్రాక్టర్లు పల్లెల్లో తాండవిస్తున్న సమస్యలు..తీవ్రమవుతున్న తాగునీటి సమస్య కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు పూర్తవుతున్నా గ్రామాలకు రూపాయి నిధులు ఇవ్వలేదు.ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతున్నది.పేరుకు ప్రత్యేకాధికారుల మాటే కానీ వారు గ్రామాల వైపు తొంగిచూసిన దాఖలాలు లేవు. భారంమొత్తం పంచాయతీ కార్యదర్శులపైనే పడుతుంది.ప్రభుత్వం నిధు లు ఇవ్వడం లేదు. తాము ట్రాక్టర్లలో డీజిల్ కూడా పోయలేం..ఆభారం మా వల్ల కాదు అని చాలా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ట్రాక్టర్ల తాళా లు ఉన్నతాధికారులకు అందిస్తున్న విషయం తెలిసిందే.

నిధుల మాట ఎత్తితే చా లు ఆకార్యదర్శిపై ఉన్నతాధికారుల వేధింపులు తప్పడం లేదు.మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం చిప్పల్‌తుర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి డీజిల్ లేక 20 రోజులుగా చెత్త తీయడం లేదు అన్నందుకు ఏకంగా కలెక్టర్ ఆపంచాయతీ కార్యదర్శికి షోకాజు నోటీసులు జారీ చేశారు. దీంతో ఉమ్మడి జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు మండిపడుతున్నారు. నిధులు ఇవ్వరు తాము సమస్యలు పరిష్కరించమంటే ఎలా సాధ్యం అంటు వాపోతున్నారు. ఒక్కో పంచాయతీ కార్యదర్శి లక్షల్లో ఖర్చు చేశారు.ఇంత చేసినా తమకు గుర్తింపు లేదని మండిపడుతున్నారు.

పల్లెల అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం కృషి

కేసీఆర్ ప్రభుత్వం పల్లెప్రగతి ద్వారా నిధులను నేరుగా గ్రామాలకు విడుదల చేసింది. ఇంటింటా చెత్త సేకరణకు ప్రతి గ్రామానికి ఒక ట్రాక్టర్ ఇచ్చింది. ఉమ్మడి మెదక్ జిల్లాలోని సిద్దిపేట జిల్లాలో 508 గ్రామ పంచాయతీలకు 494 ట్రాక్టర్లు ఉన్నాయి. 477 మంది పంచాయతీ కార్యదర్శులు పని చేస్తున్నారు. మెదక్ జిల్లాలో 492 గ్రామ పంచాయతీల్లో 469 ట్రాక్టర్లు ఉండగా 468 పంచాయతీ కార్యదర్శులు పని చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలో 647 ( ప్రస్తుతం 620) గ్రామ పంచాయతీల్లో 636 ట్రాక్టర్లు ఉండగా అన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు పనిచేస్తున్నారు.

గ్రామాలు ఆరోగ్య గ్రామాలుగా తీర్చిదిద్దబడ్డాయి. పలు గ్రామాలు జాతీయ స్థాయిలో అవార్డులను సైతం సొంతం చేసుకున్నాయి. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి మారిపోయింది. గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడింది. పారిశుధ్యం లోపించింది. గ్రామాల్లో తాగునీటి సమస్య జఠిలంగా మారింది. 18 నెలలుగా గ్రామాలకు నిధులు



రావడం లేదు.గ్రామాల్లో ఎక్కడి పనులు అక్కడే ఉన్నాయి. పంచాయతీల పాలక వర్గం గడువు 2024 ఫిబ్రవరిలో పూర్తి అయ్యింది. గడువు ముగియగానే గ్రామాలకు ప్రత్యేకాధికారులను నియమించారు.వీరిని నియమించినా భారం మొత్తం పంచాయతీ కార్యదర్శుల మీదనే పడుతుంది.గ్రామాలకు నియమించిన ప్రత్యేకాధికారుల పర్యవేక్షణ లేదు. సరైన పర్యవేక్షణ లేక గ్రామాలు అధ్వానంగా తయాయ్యాయి.

పల్లెల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం

సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాలోని గ్రామాల్లో పారిశుధ్యం పడకేసింది. ఇదివరకు చేసిన బిల్లులు రాకపోవడంతో పాటు కొత్త పనులు పూర్తికాలేదు. దీంతో గ్రామాల్లో 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్నట్లుగా తయారైంది. గ్రామాల్లో చిన్న చిన్న పనులు సైతం జరగడం లేదు. ప్రధానంగా గ్రామాల్లో విద్యుత్, తాగునీరు, పారిశుధ్యం సమస్యలు నెలకొన్నాయి. పారిశ్రామిక ప్రాంతాలు ఉన్న గ్రామాల్లో కొంత ఆదాయం వచ్చినా వాటిని వినియోగించకుండా ప్రభుత్వం వాటిపై ఫ్రిజింగ్ విధించింది. దీంతో ఏంచేయాలో అర్థం కాని పరిస్థితుల్లో అధికారులు ఉన్నారు. ఆదాయ వనరులు ఉన్న పంచాయతీల్లోనే జీతాలు చెల్లించలేని పరిస్థితి ఉంటే, ఆదాయం లేని గ్రామాల పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.గ్రామాల్లో పనిచేసే పారిశుధ్య కార్మికులకు నెలల తరబడి జీతాలు రావడం లేదు.

కేసీఆర్ ప్రభుత్వంలో నెల నెలా నిధులు

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పల్లెప్రగతి నిధులు ప్రతినెలా విడుదల చేసింది.ఉమ్మడి మెదక్ జిల్లాలోని అన్ని గ్రామాలు పల్లె ప్రగతి ద్వారా అద్భుత ప్రగతి సాధించాయి. ఉమ్మడి జిల్లాకు సుమారు నెలకు రూ. 30 కోట్లపైచిలుకు నిధులు వచ్చాయి. ఇవి కాకుండా గ్రామాల్లో పన్నుల ద్వారా ఇతరత్రా ఆదాయం వస్తే అద్భుతంగా తీర్చిదిద్దారు. పల్లె ప్రగతి కింద విస్తృతంగా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. ప్రతి గ్రామానికి డంపింగ్ యార్డు, హరితహారంలో విరివిగా మొక్కలు నాటించారు. ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ కొనిచ్చారు. తాగునీటి సమస్య లేకుం డా ప్రతి ఇంటికి నల్లా ద్వారా మిషన్ భగీరథ నీటిని సరఫరా చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయక గ్రామ పంచాయతీల అభివృద్ధి కుంటుపడింది.

# తల్లిని హత్య చేయించిన పదవ తరగతి విద్యార్థిని కేసులో నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు జీడిమెట్ల పోలీసులు

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 25

ఈ మేరకు బుధవారం బాలానగర్ డీసీపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో డీసీపీ సురేష్ కుమార్ మీడియాకు వివరాలు వెల్లడించారు. ప్రేమ వ్యవహారంలో అడ్డు రావటమే కాకుండా..!! తీవ్రంగా హింసిస్తున్న తల్లి పట్ల ద్వేషం పెంచుకున్న బాలిక (15) తన ప్రేమికుడు అయినా శివ (19) , అతని తమ్ముడు (16) తో కలిసి సోమవారం రాత్రి 8 గంటల సమయంలో హత్య చేయించింది. ఈ ఘటనలో మైనర్లను ఇద్దరిని హెూం కు తరలించగా శివని అరెస్టు చేశారు పోలీసులు.

ముందు ఒప్పుకొనితర్వాత..

షాపూర్ నగర్ న్యూ ఎల్బీనగర్ లో నివాసం ఉంటున్న అంజలి (39) కి ఇద్దరు కూతుర్లు. మీరు స్థానికంగా ఉన్న ఓ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. పదో తరగతి చదువుతున్న బాలిక (15) కి ఇంస్టాగ్రామ్ లో శివ అనే వ్యక్తి పరిచయమయ్యాడు. ఈ పరిచయం ప్రేమగా మారడం, ఈ విషయం ఇరు కుటుంబాలకు తెలియడం జరిగింది. అనంతరం శివ మృతురాలి అంజలి ఇంటికి తరచుగా వచ్చి వెళ్తుంటాడు. వీరి ప్రేమను అంజలి ముందుగా ఒప్పుకొని తర్వాత ఆక్షేపించింది. అయినప్పటికీ వీరి ప్రేమ విహారం జరుగుతూ వస్తుండటంతో పలుమార్లు అంజలి బాలికను తీవ్రంగా కొట్టిన సందర్భాలు ఉన్నాయి.

హింసిస్తుందని కక్ష గట్టి..

అంజలి మొదటి భర్తకు ఒకరు, రెండో భర్తకు ఒకరు ఇద్దరు ఆడపిల్లలు. వీరిలో మొదటి భర్తకు పుట్టిన బాలిక కన్నా రెండో భర్త ద్వారా పుట్టిన తన చెల్లిని ప్రేమగా చూసుకుంటుందని మదనపడుతూ వస్తుండేది బాలిక. తరచుగా బాలికను కొట్టడం తిట్టడం వంటివి చేస్తూ ఉండటంతో మూడు సంవత్సరాల క్రితం బాలిక ఏడవ తరగతి చదువుతున్న సందర్భంలో పోలీస్ స్టేషన్కు వచ్చి తల్లి అంజలిపై ఫిర్యాదు చేసింది. అనంతరం బాలిక అంజలి వద్దనే ఉన్నది.




అయినప్పటికీ వివిధ సందర్భాలలో బాలికను హింసించడం జరుగుతూ రావడం, ఎనిమిది నెలలుగా వీరి ప్రేమ వ్యవహారం విషయంలో ముందుగా ఒప్పుకొని తర్వాత ఒప్పుకోకపోవడం వంటి పరిణామాలు చోటు చేసుకోవడంతో బాలిక తల్లి అంజలి పై కక్ష పెంచుకుంది.

చంపేయాలని ఒత్తిడి..

ఈనెల రెండో వారంలో బాలిక, తన చెల్లెలు శివ ఇంట్లో నాలుగు రోజులు ఉన్నారు. తల్లి అంజలి బలవంతం మీద బాలిక ఇంటికి వచ్చింది. ఈనెల 18న రాత్రి సమయంలో బాలిక ఇంట్లో ఉన్న కొంత నగదు, బంగారాన్ని తీసుకొని శివతో వెళ్ళిపోయింది. 19న అంజలి జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేయడంతో 20న బాలికను తీసుకొని వచ్చి తల్లి అంజలికి అప్పగించారు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు మంగళవారం బాలికకు వైద్య పరీక్షలు, శివుని కోర్టులో హాజరపరచడం జరగాల్సి ఉండేది. అయితే ఇంతలోనే బాలిక తన ప్రేమికుడైన శివ తో తన తల్లిని చంపేయాలంటూ ఒత్తిడి తీసుకొచ్చింది. ముందు శివ ఒప్పుకోకపోవడం తో తన మాట వినకపోతే ఆత్మహత్య చేసుకుంటానంటూ బెదిరించింది. దీంతో శివ తన తమ్ముడు (16) తో కలిసి వచ్చి అంజలి నీ హత్య చేశాడు. ఈ ఘటనలో పోలీసులు శివ ను అరెస్టు చేశారు. కాగా శివ ప్రస్తుతము ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతూ డీజే ఆపరేటర్ గా పని చేస్తున్నాడు.

# కొనేరు అభివృద్ధికి ప్రణాళికలు : ఎంపిడిఒ

యర్రగొండపాలెం : యర్రగొండపాలెం పట్టణంలోని చైతన్య స్కూల్ సమీపంలో పాడుబడి ఉన్న ప్రాచీన కోనేరును ఆధునీకరించడం కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. గత 30 సంవత్సరాలుగా వాడుకకు మరుగున పడిన ఈ కోనేరును తిరిగి వినియోగానికి అందుబాటులోకి తేవడానికి చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ఎంపిడిఒ బండారు శ్రీనివాసులు, ఎపిఒ శైలజ కూటమి నాయకులతో కలిసి బుధవారం కోనేరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ శ్రీనివాసులు మాట్లాడుతూ కోనేరు అవసరాలను గుర్తించి తగిన రూపకల్పన చేపట్టనున్నామన్నారు. కోనేరులో నిర్వహించవలసిన తాగునీటి నిల్వ, వర్షపు నీటి పారుదల, భద్రతా గదులు, సుందరీకరణ వంటి అంశాలను పరిశీలించారు. త్వరలోనే పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఎఇ రవీంద్రారెడ్డి, ఇఒఆర్డి కెవిఎల్.శ్రీనివాసులు, టిడిపి మండల అధ్యక్షుడు చేకూరి సుబ్బారావు, పెరుమాళ్ళ మల్లికార్జున, కంచర్ల వెంకటేశ్వర్లు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఫాదర్ వినోద్ కు జాతీయ ఉత్తమ పరిశోధక పురస్కారం







అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి పల్లొటైన్ ధర్మగురు ఫాదర్ వినోద్ అమర్లపూడి జాతీయ స్థాయి సెమినార్‌లో ఉత్తమ పరిశోధక పురస్కారంతో సత్కరించారు. సమాజ సేవకు అంకితమైన పల్లొటైన్ ఫాదర్ వినోద్ అమర్లపూడి చెన్నైలో జరిగిన జాతీయ సెమినార్‌లో ఉత్తమ పరిశోధక / స్కాలర్ పురస్కారాన్ని అందుకున్నారు. పల్లోటీనుల సమాజానికే గౌరవం తీసుకువచ్చారని కొనియారు. ఈ సెమినార్ "డా. బి.ఆర్. అంబేద్కర్ యొక్క దృష్టి దేశ నిర్మాణానికి ఆయన చేసిన కృషి" అనే ప్రధాన అంశంపై నిర్వహించారు. ఆచరణాత్మకంగా చేసిన పరిశోధన లో ఫాదర్ వినోద్ పరిశోధన కు జాతీయ అవార్డు లభించింది అన్నారు. విజయవాడలోని చెంచు గిరిజనుల జీవితాల్లో సామాజిక సేవికుల పాత్ర." ఈ అధ్యయనంలో గిరిజనుల సమస్యలు, ఆర్థిక, ఆరోగ్య, విద్యా లోపాలు, ప్రభుత్వ విధానాల అమలులో గ్యాప్‌లు, వారి ఆశల తీరులు చక్కగా వివరించబడ్డాయి. గౌరవ పురస్కారం అందజేసినవారు తిరుమతి ఆర్మ్‌స్ట్రాంగ్ బి ఎ, బి ఎల్ దక్షిణ భారత బౌద్ధ విహార అధ్యక్షురాలు మునిసామి తంబిదురై తమిళనాడు లోక్‌సభ మాజీ ఉప స్పీకర్ ఒక వృద్ధ చెంచు అమ్మమ్మ మాటలే జీవితం మార్చేశాయి ఫీల్డ్ వర్క్ సమయంలో ఆయన కలిసిన సీతమ్మ అనే 72 ఏళ్ల చెంచు మహిళ తన కల ఏంటని అడిగితే ఆమె చెప్పింది: "భిక్షాటన లేకుండా ఒక సమృద్ధి భోజనం చేయడమే, మనవళ్ళకి పేరు రాయటం నేర్పించడమే". ఈ మాటలు ఆయన హృదయాన్ని తాకాయి. అదే సందర్భం నుంచి ఆయన పరిశోధకుడిగా కాకుండా పోషకుడిగా మారిపోయారు. విశ్వాసంతో కూడిన మిషన్, పరిశోధన ఫాదర్ వినోద్ తన విజయాన్ని అంకితమిచ్చారు. రెవ. ఫాదర్ బాలాజీ బోయల్లా ఎస్‌ఏసి కి, ప్రాదేశిక రెక్టర్ గ్లోరియా డెయ్ ప్రాంత పల్లొటిన్ కుటుంబానికి అందరూ కలిసిన స్ఫూర్తితోనే ఈ విజయం సాధ్యమైందని చెప్పారు. అట్టడుగున ఉన్నవారికోసం పనిచేసే సాక్ష్యంగా నిలిచారు. మీ పరిశోధన, సేవా సంకల్పం, ప్రజల పట్ల ఉన్న మానవతా దృష్టికోణం పల్లొటిన్ ధర్మపీఠానికే గౌరవం తీసుకొచ్చిందని కొనియాడారు .

# 50వ రోజుకు చేరిన ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె



పెద్దాపురం(కాకినాడ) :నివాస్ న్యూస్ ప్రతినిధితమ సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం 50 వ రోజుకు చేరుకుతుంది. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ కార్మికులు మున్సిపల్ సెంటర్లోని అంబేద్కర్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తూ తమ నిరసన తెలిపారు. అనంతరం ఇంజనీరింగ్ కార్మిక సంఘం అధ్యక్షుడు సుంకర నాగేశ్వరరావు మాట్లాడుతూ 50 రోజులుగా తమ సమస్య లు పరిష్కరించాలని ఇంజనీరింగ్ కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమన్నారు. కార్మికుల సమస్యలను సానుభూతితో పరిశీలించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బాసిన భద్ర రావు, ఆకుల రామకృష్ణ, వాకాడ భాస్కర్, అయ్యప్ప స్వామి, కే వెంకటరమణ, మల్లిపెద్ది వీరభద్రరావు, ఓ సోనియా, సుంకర సత్తిరాజు, పచ్చిపాల శ్రీను, డి సత్తిరాజు, మహాపాతిన అరుణ్, బొమ్మన రవికుమార్, గజ్జి సతీష్, నాలం శివకుమార్, పూల ప్రశాంత్, జి నాగేశ్వరరావు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# ఊపందుకున్న దమ్ములు, వరినాట్లు.



ఉండ్రాజవరం (తూర్పుగోదావరి) :నివాస్ న్యూస్ ప్రతినిధి వర్షాలు ప్రారంభమై, వాతావరణం వ్యవసాయానికి, అనుకూలంగా మారడంతో మండల రైతులు దమ్ములు, వరి నాట్లను వేగవతం చేశారు. ఉండ్రజవరం మండలంలో 4782 హెక్టార్లు వరి నాట్లకు గాను ఇప్పటికి 12 హెక్టార్లు నాట్లు జరిగాయని మండల వ్యవసాయ అధికారి బి రాజారావు తెలిపారు. పిఎల్‌ఏ 1100, స్వర్ణ, ఎంటియు 1318 రకాల విత్తనాలతో రైతులు వరి నాటుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. నారుమడి 10 –12 రోజులు ముందే దమ్మ చేసి చదును చేయాలని.. 5 సెంట్ల నారు మడికి 2 కిలోల నత్రజని(1 కిలో విత్తనం చల్లేముందు, మరో కిలో విత్తిన 12–14 రోజులుకు), 1 కిలో భాస్వరం, 1కిలో పొటాష్ నిచ్చే ఎరువులను దుక్కిలో వేయాలి. చలి ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో భాస్వరం రెట్టింపు వేయాలి. మొలకలకట్టిన విత్తనాన్ని సెంటుకు 5 కిలోల చొప్పున చల్లుకోవాలి.నారు పూరిగా పురివిచ్చుకునే వరకు ఆరు తడులు ఇచ్చి, తర్వాత పలుచగా నీరు నిలకట్టాలి. జింకు లోపం గమనిస్తే లీటరు నీటికి 2 గ్రా జింకు ద్రావణాన్ని పిచికారి చేయాలి. విత్తిన 10 రోజులకు కార్బో ఫ్యూరాన్ 3 జి గుళికలు సెంటు నారుమడి కి 160 గ్రా చొప్పున వేయాలి లేదా మోనో క్రోటోఫాస్ 1.6 మి.లీ లేక క్రోరి ఫైరిఫాస్ 2.0 మి.లి. లీటరు నీటికీ కలిపి విత్తిన 10 రోజులకు, 17 రోజులకు పిచికారి చేయాలన్నారు. నారు తీయటానికి 7 రోజుల ముందు సెంటు నారుమడి కి 160 గ్రాముల కార్బో ఫ్యూరాన్ గుళికలు తక్కువ నీటిలో వేయాలని,

# ప్రాధాన్యతా రంగాలకు 26,409 కోట్ల రుణాలు



నివాస్ న్యూస్ ప్రతినిధి కాకినాడ 2025–26 వార్షిక రుణ ప్రణాళిక కింద జిల్లాలోని వివిధ ప్రాధాన్యతా రంగాలకు 26,409 కోట్ల బ్యాంకు రుణాల కల్పనకు లక్ష్యం నిర్దేశించామని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో బ్యాంకులు, వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశంలో నిర్వహించారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలోని వివిధ రంగాలకు నిర్దేశించిన వార్షిక రుణ ప్రణాళిక డాక్యుమెంట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో వివిధ ఆర్థిక రంగాల వారిగా నిర్దేశించుకున్న వార్షిక రుణ లక్ష్యాలను మించి రుణాలు కల్పించినందుకు బ్యాంకర్లకు అభినందనలు తెలిపారు. 2024–25లో వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.11,460 కోట్లు రుణాలు కల్పించే లక్ష్యానికి గాను, రూ.13,770 కోట్లు రుణాలు కల్పించి 120.15 శాతం లక్ష్యాలను సాధించడం ముదావహమన్నారు. ఎంఎస్ఎంఇ, ఇతర ప్రాధాన్యతా రంగాలకు రూ.16,370 కోట్లు రుణాలు అందించే లక్ష్యాన్ని మించి రూ.18,948 కోట్లు రుణాల కల్పన ద్వారా 115.74 శాతం లక్ష్యసాధన జరిగిందన్నారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో కూడా ఇదే స్ఫూర్తితో అన్ని రంగాలకు రుణాలు విరివిగా రుణాలు కల్పించి ఆర్థిక ప్రగతిలో జిల్లా మరింత ముందుకు సాగేందుకు సహకరించాలని కలెక్టర్ బ్యాంకర్లను కోరారు. పిఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ద్వారా కేంద్ర, రాష్ట్ర పభుత్వాల అత్యంత ప్రాధాన్యతగా చేపట్టిన రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటులో లబ్ధిదారులకు రుణాల కల్పనలో బ్యాంకర్లు మరింత చొరవగా ముందుకు రావాలని కోరారు. జిల్లాలో ఇప్పటి వరకూ ఈ ప్లాంట్ల ఏర్పాటుకు 2,262 దరఖాస్తులు అందగా, 1,024 ప్లాంట్లకు బ్యాంకులు రూ.20 కోట్ల 36 లక్షల మేర రుణాలు కల్పించాయన్నారు. సోలార్ యూనిట్లకు రుణాల కల్పన ప్రగతిని ప్రతివారం సమీక్షిస్తామని, తిరస్కరించే దరఖాస్తులేవైనా ఉంటే అందుకు సవివరమైన కారణాలు తెలియజేయాలన్నారు.

# పవన్ కళ్యాణ్ నుంచి ఆ విషయం నేర్చుకోవాల్సిందే!



హీరోయిన్లు ఎవరైనా సరే టాలీవుడ్ నుంచి బాలీవుడ్ కు వెళ్తారు. కానీ నిధి అగర్వాల్ మాత్రం బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చి ఇక్కడే సెటిలైపోయింది. నిధి అగర్వాల్ మాత్రం బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చి ఇక్కడే సెటిలైపోయింది. మున్నా మైఖెల్ సినిమాతో హిందీ సినీ పరిశ్రమకు పరిచయమైన నిధికి ఆ సినిమా తర్వాత తెలుగులో అవకాశాలొచ్చాయి. దీంతో అమ్మడు టాలీవుడ్ లోనే సినిమాలు చేసుకుంటూ ఇక్కడే ఉండిపోయింది. తాను ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా వచ్చానని, సినిమాల్లోకి రావడమే తనకు సక్సెస్ తో సమానమని చెప్తున్న నిధి, తాను నమ్మిన కథలను మాత్రమే సెలెక్ట్ చేసుకుని, వాటిపైన మాత్రమే ఫోకస్ చేస్తానని అంటోంది. వరుసగా కమర్షియల్ సినిమాలు చేయడానికి తానేమీ హీరోని కాదని, ఒకవేళ అలా చేసినా అన్నీ ఒకే తరహా సినిమాలు చేస్తున్నానని విమర్శిస్తారని, అందుకే గొప్ప కథలను ఎంచుకుని మరీ చేస్తున్నట్టు నిధి పేర్కొంది అయితే కెరీర్ స్టార్టింగ్ నుంచి యంగ్ హీరోలతోనే సినిమాలు చేసుకుంటూ వచ్చిన నిధి ఒక్క స్టార్ హీరోతో కూడా కలిసి నటించింది లేదనుకుంటున్న టైమ్ లో అమ్మడికి ఒకేసారి పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న హరిహర వీరమల్లుతో పాటూ పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ది రాజా సాబ్ సినిమాలో అవకాశాలొచ్చాయి. ఒకేసారి ఇద్దరు స్టార్ హీరోల సరసన ఛాన్స్ రావడంతో నిధి కెరీర్ టర్న్ అయిపోతుం దనుకున్నారంతా. కానీ ఆ సినిమాలు ఇప్పటివరకు రిలీజైంది లేదు. ఏదో కారణాలతో సినిమాలు వాయిదాల మీద వాయిదాలు పడుతుండటంతో చేసేదేమీ లేక నిధి ఆ సినిమాల రిలీజుల కోసం వెయిట్ చేస్తుంది. ఇదిలా ఉంటే ఆ ఇద్దరు హీరోలతో కలిసి నటించిన వర్క్ ఎక్స్‌పీరియెన్స్ ను నిధి తాజాగా ఓ ఇంటర్వ్యూలో షేర్ చేసుకుంది. లైలా స్థానం ఎంతంటే? వీరమల్లు కోసం తాను ప్రత్యేకంగా గుర్రపు స్వారీ, కథక్ నేర్చుకున్నానని, పవన్ తో కలిసి నటించే అవకాశం రావడమే తన అదృష్టంగా భావిస్తున్నట్టు చెప్పిన ఆమె, ఆయన సెట్స్ లో ఉన్నప్పుడు ఎంతో ఏకాగ్రతతో ఉంటారని, యాక్షన్ అని చెప్పగానే చుట్టుపక్కల ఏం జరుగుతుందో కూడా పట్టించుకోకుండా తన పాత్రలోకి వెళ్తారని, ఆయన్ను చూసి ఆ క్వాలిటీని అలవాటు చేసుకోవాలనుకుంటున్నట్టు చెప్పింది నిధి.

# కన్నప్పకు ప్రభాస్ షాకింగ్ రెమ్యూనరేషన్!



ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను మంచు మోహన్ బాబు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నాడు. మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్టుగా రూపొందుతున్న సినిమా కన్నప్ప. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను మంచు మోహన్ బాబు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నాడు. ఇదిలా ఉంటే ఈ సినిమాలో ప్రభాస్ ఓ కీలక పాత్ర లో నటిస్తున్న విషయం తెలిసిందే. కన్నప్పలో ప్రభాస్ పాత్ర చాలా కీలకంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో ప్రభాస్ నటిస్తున్నాడన్న వార్త బయటకు రాగానే కన్నప్పపై ఉన్నట్టుండి ఒక్కసారిగా హైప్ భారీగా పెరిగింది. ఇప్పటికే ఈ మూవీ నుంచి ప్రభాస్ పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ ను కూడా మేకర్స్ రివీల్ చేశారు. దీంతో కన్నప్పలో కీలక పాత్ర చేస్తున్న ప్రభాస్ రెమ్యూనరేషన్ ఎంత అని తెలుసుకోవాలని అందరూ ఆసక్తిగా ఉన్నారు. మామూలుగా అయితే ప్రభాస్ ఒక్కో సినిమాకు రూ.100 కోట్ల నుంచి రూ.150 కోట్ల వరకు బడ్జెట్ ను బట్టి ఛార్జ్ చేస్తుంటాడు. అది కాకుండా కొన్ని సార్లు లాభాల్లో వాటా కూడా ఇస్తుంటారు నిర్మాతలు. అంతటి డిమాండ్ ఉన్న ప్రభాస్ కన్నప్ప సినిమా కోసం ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఈ సినిమాను చేశాడట. కేవలం తమ ఫ్యామిలీతో ఉన్న అనుబంధంతోనే ప్రభాస్ ఈ సినిమాను చేశాడనే విషయాన్ని స్వయంగా మంచు విష్ణు వెల్లడించాడు. ఏప్రిల్ 25న రిలీజ్ కానున్న ఈ సినిమాకు జాతీయ స్థాయిలో ప్రభాస్ కు ఉన్న క్రేజ్ కలిసొచ్చే ఛాన్సుంది. ఈ సినిమాలో ప్రభాస్ తో పాటూ మోహన్ లాల్ కూడా నటించగా, ఆయన కూడా కన్నప్ప సినిమాను ఎలాంటి రెమ్యూనరేషన్ లేకుండా ఫ్రీ గానే చేశాడని విష్ణు తెలిపాడు. ఇదిలా ఉంటే ప్రస్తుతం ప్రభాస్ వరుస సినిమాలతో చాలా బిజీగా ఉన్నాడు. మారుతి దర్శకత్వంలో ది రాజా సాబ్ తో పాటూ హను రాఘవపూడి దర్శకత్వంలో ఫౌజీ సినిమాలు చేస్తున్న ప్రభాస్ ఆ తర్వాత సందీప్ రెడ్డి వంగాతో స్పిరిట్ సినిమానే కాకుండా కల్కి2, సలార్2 సినిమాలను కూడా పూర్తి చేయాల్సి ఉంది.

# విశ్వంభర ఇప్పట్లో వచ్చేలా లేడుగా!



సోషియో ఫాంటసీ జానర్ లో రూపొందుతున్న ఈ సినిమాను సమ్మర్ లో రిలీజ్ చేస్తారని ఎప్పట్నుంచో వార్తలొస్తున్నాయి. ఎంతో నమ్మకంగా చేసిన భోళా శంకర్ సినిమా డిజాస్టర్ అవడంతో ఆ తర్వాతి సినిమా విషయంలో చాలా జాగ్రత్తలు, గ్యాప్ తీసుకుని మరీ మెగాస్టార్ చిరంజీవి తన తర్వాతి సినిమాను బింబిసార ఫేమ్ వశిష్ట దర్శకత్వంలో చేయడానికి నిర్ణయం తీసుకున్నాడు. విశ్వంభర అనే టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తుంది. వాస్తవానికి ఈ సినిమాను సంక్రాంతికే రిలీజ్ చేద్దామనుకున్నారు. కానీ సినిమా షూటింగ్ పూర్తి అవకపోవడం, రామ్ చరణ్ నటించిన గేమ్ ఛేంజర్ ను సంక్రాంతికి రిలీజ్ చేయాలని నిర్మాత దిల్ రాజు కోరడంతో చిరూ తన సినిమాను పోస్ట్ పోన్ చేసుకున్నాడు. ఆ తర్వాత విశ్వంభరను సమ్మర్ కానుకగా రిలీజ్ చేద్దామనుకున్నారు. లైలా స్థానం ఎంతంటే? సోషియో ఫాంటసీ జానర్ లో రూపొందుతున్న ఈ సినిమాను సమ్మర్ లో రిలీజ్ చేస్తారని ఎప్పట్నుంచో వార్తలొస్తున్నాయి. కానీ ఇప్పుడు పరిస్థితులు చూస్తుంటే విశ్వంభర రిలీజ్ ఇంకా లేటవుతుందని అంటున్నారు. సినిమాకు సంబంధించిన వీఎఫ్ఎక్స్ వర్క్స్ చాలా ఆలస్యంగా జరుగుతుండటమే దీనికి ప్రధాన కారణమని తెలుస్తోంది. వీఎఫ్ఎక్స్ ప్రధానంగా తెరకెక్కుతున్న సినిమా కావడంతో విజువల్ ఎఫెక్ట్స్ విషయంలో డైరెక్టర్ వశిష్ట చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాడట. తను ఆశించిన అవుట్‌పుట్ వచ్చేవరకు కాంప్రమైజ్ అవడం లేదట. టీజర్ విషయంలో వచ్చిన నెగిటివిటీని దృష్టిలో పెట్టుకునే వశిష్ట ఇంత జాగ్రత్త పడుతున్నట్టు తెలుస్తోంది. దీన్ని బట్టి చూసుకుంటే విశ్వంభర మరింత ఆలస్యమవడం ఖాయమని అర్థమవుతుంది. ఈ సినిమాలో త్రిష హీరోయిన్ గా నటిస్తుండగా, ఆస్కార్ విజేత కీరవాణి ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు.

## నివాస్ సినిమా న్యూస్



అవనీత్ కౌర్ హాట్ ఇన్ శారీ